




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ








విజయవాడ VIJAYAWADA | సంపుటి : 24 Vol.No : 24 | సంచిక : 266 Issue No : 266 | ది. 31-12-2025 Date : 31-12-2025 | బుధవారం Wednesday | పేజీలు : 8 Pages : 8 | వెల : రూ.1/- Rs.1/-


# ఇటు సంక్షేమ పథకాలు...అటు అభివృద్ధి పరుగులు

- 2025 లో పేదల జీవితాల్లో వెలుగులు నింపిన కూటమి ప్రభుత్వం
- సూపర్ సిక్స్ పథకాల సూపర్ హిట్ తో 2025లో కూటమి పాలన
- సుపరిపాలనతో బ్రాండ్ ఇమేజ్....ప్రభుత్వ చొరవతో లక్షల కోట్ల పెట్టుబడులు
- పరిశ్రమలు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలతో ఆశలకు నాంది
- నాడు భూముల కబ్జా... నేడు రాజ ముద్రతో దర్జా
- సంస్కరణల బాట పట్టిన విద్యా-వైద్య రంగాలు...ఇరిగేషన్ లో మార్పులు
- అద్భుత వేగంతో అమరావతి... పూర్తి దిశగా పోలవరం
- 2025లో నాయుడు గిరీని పరిచయం చేసిన సీబీఎన్
- 2025లో ఉషోదయం... ఇక 2026లో నవోదయం
- కొత్త ఏడాదిలో మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు సిద్ధమవుతున్న ప్రభుత్వం
- ప్రజల ఆశలను నెరవేర్చిన 2025.... ఆకాంక్షలు తీర్చేలా 2026

**అమరావతి,డిసెంబర్ 30 (వార్తాప్రభ) ::** 2025 ఏడాదిలో కూటమి ప్రభుత్వం అద్భుతమైన విజయాలు సాధించింది. ఎన్నికల్లో ఇచ్చిన మెజార్టీ హామీలను నెరవేర్చింది. చెప్పని అంశాలను ప్రజలకు అందించింది. విభజనను మించిన విధ్వంసాన్ని 2019-2024 మధ్య కాలంలో గత పాలకులు చేశారు...ప్రజలు అనుభవించారు. 2024 ఎన్నికల్లో అద్భుత విజయం తర్వాత ఏర్పాటైన కూటమి ప్రభుత్వానికి తొలి ఆరు నెలలు అస్తవ్యస్తమైన వ్యవస్థలను సరి చేయడానికే కాలం సరిపోయింది. పూర్తి స్థాయి బడ్జెట్ కూడా ప్రవేశ పెట్టలేనంత రీతిలో అన్ని వ్యవస్థలను నాశనం చేసేసింది నాటి వైసీపీ ప్రభుత్వం. దీంతో విభజన తర్వాత రాష్ట్రాన్ని గాడిలో పెట్టడానికి నాటి ప్రభుత్వం శ్రమించిన దానికంటే రెండింతలు ఎక్కువగా శ్రమించాల్సి వచ్చింది. ఆ తర్వాత 2025 తొలి నాళ్లల్లో రాష్ట్రంలోని వ్యవస్థలు నెమ్మదిగా గాడిలో పడ్డాయి. అప్పటి నుంచి రాష్ట్రంలో సంక్షేమాన్ని... అభివృద్ధిని కూటమి ప్రభుత్వం పరుగులు పెట్టించింది. కనీ వినీ ఎరుగని రీతిలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే కొన్ని సంక్షేమ పథకాలను ప్రారంభించినా... 2025 సంవత్సరంలో మాత్రం ఎన్నికల్లో ఇచ్చిన మెజార్టీ హామీలను సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నెరవేర్చింది. కేంద్రం పూర్తి స్థాయిలో అందిస్తున్న సహకారాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సహా ప్రభుత్వ యంత్రాంగం అందిపుచ్చుకుంది. వివిధ రంగాల్లో అభివృద్ధిని పరుగులు పెట్టించడంతోపాటు... ప్రభుత్వం తీసుకున్న 23 పాలసీలతో దేశాన్ని ఆకర్షించే స్థాయికి రాష్ట్ర ప్రభుత్వం అద్భుత పనితీరు కనబరిచింది. ప్రముఖ ఎకనమిక్ టైమ్స్ దినపత్రిక అందించే ప్రతిష్టాత్మక బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్-2025ను అందించింది. రాష్ట్రం ఏ స్థాయిలో అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిందనే విషయాన్ని చెప్పడానికి చంద్రబాబుకు దక్కిన ఈ అవార్డే నిదర్శనం.




**సంక్షేమానికి చిరునామాగా...** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సంక్షేమ పథకాల అమలులో దూసుకుపోతూనే ఉంది. 2025 ఏడాదిలో కూటమి ప్రభుత్వం చూపించిన ప్రగతి వేరే లెవల్ అని చెప్పాల్సిందే. సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేసింది. తల్లికి వందనం కింద రూ.10,090 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం తల్లుల ఖాతాలో వేసింది. దీని ద్వారా 67.27 లక్షల మంది విద్యార్థులకు సాయం అందింది. ఇక స్త్రీ శక్తి పేరుతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించింది కూటమి ప్రభుత్వం. ఈ ఏడాది ఆగస్ట్ 15వ తేదీ నుంచి ఈ పథకాన్ని ప్రారంభిస్తే... ఇప్పటి వరకు 3.25 కోట్ల ప్రయాణాలు చేశారు. ఇప్పటి వరకు ఈ పథకానికి రూ.1,144 కోట్ల మేర ఖర్చు అయింది. ఇక దివ్యాంగులకు కూడా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించింది. ఇక అన్నదాత సుఖీభవ పథకం కింద 46 లక్షల మంది రైతులకు మేలు జరిగింది. వారి ఖాతాల్లో రూ.6,310 కోట్లు జమ అయ్యాయి. దీపం%-%2 పథకం కింద ఏడాదికి 3 ఉచిత సిలిండర్‌లను మహిళలకు ఉచితంగా అందించారు. దీని కోసం రూ.2,684 కోట్లు ఖర్చు పెట్టారు... ఇప్పటికి దాదాపు 2 కోట్ల సిలిండర్ల పంపిణీ చేపట్టారు. ఇక సామాజిక భద్రత ఫించన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం రికార్డులు బద్దలు కొట్టుకుంటూ వెళ్తోంది. ఈ పథకం కింద ఇప్పటి వరకు రూ. 50 వేల కోట్లను పంపిణీ చేశారు. అర లక్ష కోట్ల రూపాయల పంపిణీని పూర్తి చేసిన ఘనతను 2025వ సంవత్సరం దక్కించుకుని చరిత్రలో నిలిచిపోయింది. ఇక వివిధ వర్గాలకు ఇచ్చిన హామీల మేరకు డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ స్కీంలను అమలు చేసింది కూటమి ప్రభుత్వం. మత్స్యకార భరోసా కింద ఏడాదికి 20 వేల చొప్పున 1.25 లక్షల మందికి రూ.250 కోట్లు పంపిణీ చేపట్టింది. ఆటో డ్రైవర్ల సేవలో పథకం ద్వారా ఏడాదికి ఒక్కో లబ్ధిదారుకు రూ.15,000... చొప్పున 2.90 లక్షల మందికి రూ.436 కోట్లు జమ చేసింది కూటమి సర్కార్. 8,427 మంది పాస్టర్లకు నెలకు రూ.5,000 చొప్పున గౌరవ వేతనం రూ.51 కోట్లు పంపిణీ చేపట్టారు. అలాగే ఇమామ్‌లకు నెలకు రూ.10,000 మౌజన్లకు రూ.5,000 చొప్పున ఏడాదికి రూ.90 కోట్లు ఇచ్చారు. పురోహితులకు నెలకు రూ.15,000 వేతనం, నాయీ బ్రాహ్మణులకు నెలకు రూ.25,000కు వేతనాలను పెంచారు. ఇక జూనియర్ లాయర్‌లకు రూ.10,000 గౌరవ వేతనం ఇస్తున్నారు. ఇవి కాకుండా... వివిధ వర్గాలను ఆదుకునేందుకు వారికి అండగా నిలిచేందుకు మరిన్ని పథకాలను అందుబాటులోకి తెచ్చారు. దీంట్లో భాగంగానే మహిళలకు లక్ష కుట్టు మిషన్ల పంపిణీ చేశారు. నేతన్నలకు ఉచిత విద్యుత్ అందించారు. మర మగ్గాలకు నెలకు 500 యూనిట్లు, చేనేత మగ్గాలకు 200 యూనిట్ల ఉచితంగా విద్యుత్ అందుతోంది. గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపుల కేటాయింపులు జరిగాయి. వివాదాలకు తావివ్వకుండా ఎస్సీ వర్గీకరణ - స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేశారు. అలాగే ఈ ఏడాది మైనారిటీ సంక్షేమానికి రూ. 3,670 కోట్లు వ్యయం చేశారు. ఇక గత పాలకులు కనికరం లేకుండా పేదలకు అన్నం పెట్టే అన్నా క్యాంటీన్లను రద్దు చేశారు. వాటిని పునరుద్దరించిన కూటమి ప్రభుత్వం... మళ్లీ రాష్ట్రవ్యాప్తంగా 204 అన్నా క్యాంటిన్లు ఏర్పాటు చేసి... ఇప్పటి వరకు 4 కోట్ల భోజనాలు పెట్టింది.

**కొలువుల జాతర... ఉద్యోగ నియామకాలు..** ఇక యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామనే హామీలో భాగంగా ప్రభుత్వం తరపున భారీ ఎత్తున ఉద్యోగాల కల్పనకు కూటమి సర్కార్ శ్రీకారం చుట్టడమే కాకుండా... ఎన్నో అడ్డంకులను అధిగమించి మెగా డీఎస్సీ నిర్వహించింది 15491 మందిని టీచర్లుగా రిక్రూట్ చేసింది. ముఖ్యమంత్రి తొలి సంతకం చేసిన మెగా డీఎస్సీని 2025లో అమలు చేసింది కూటమి సర్కార్. ఇదే కాకుండా... కానిస్టేబుల్ పోస్టుల నియామకాన్ని పూర్తి చేసింది.. 5,757 మంది కానిస్టేబుళ్లకు నియామక పత్రాలు అందచేసింది కూటమి ప్రభుత్వం. అలాగే శిక్షణ పొందే పోలీస్ కానిస్టేబుళ్లకు స్టైఫండ్ ను రూ.4,500 నుంచి రూ.12,500కు పెంచారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశాలకు గ్రాట్యుటీ అమలు చేసిందీ ఈ సంతవత్సరమే. ఇక గత ప్రభుత్వం వారసత్వంగా అప్పులనే కాదు.. చెత్తను కూడా అందించింది. దాదాపు 84 లక్షల టన్నుల చెత్తను ఎక్కడిదక్కడే వదిలేసి వైసీపీ ప్రభుత్వం గద్దె దిగింది. ఈ చెత్తను పూర్తిగా తొలగించడమే కాకుండా...ఈ చెత్త ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసి సరఫరా చేసేందుకు డిస్కంలతో విద్యుత్ కొనుగోలు ఒప్పందం చేసుకుంది పట్టణాభివృద్ధి శాఖ. ఇక గత వైసీపీ ప్రభుత్వం రోడ్ల నిర్వహణను పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో వేల కిలో మీటర్ల మేర రోడ్లు ధ్వంసమయ్యాయి. ఈ ఏడాది రోడ్ల మరమ్మత్తుల నిమిత్తం రూ.1,000 కోట్ల కేటాయించింది కూటి సర్కారు. అలాగే మరో రూ.3,000 కోట్లతో రహదారుల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

# జగన్ ఫోటో తియ్యడానికి 50 కోట్లు



**అమరావతి, డిసెంబర్ 30 (వార్తాప్రభ) :** ఏపీ కూటమి ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. గత వైసీపీ హయాంలో ల్యాండ్ టైటిల్ యాక్ట్ పేరుతో భూములు రీసర్వే చేసి.. రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇచ్చారు. అయితే.. ఈ పుస్తకాలపై అప్పటి సీఎం జగన్ ఫొటోలను ముద్రించారు. ఇది పెద్ద వివాదంగా మారిన విషయం తెలిసిందే.వాస్తవానికి ఇలాంటి సమయంలో ప్రభుత్వం ఏదైనా వెనక్కి తగ్గాలి. కానీ.. అప్పటి సీఎం జగన్ సహా మంత్రులు.. పట్టాదారు పాసు పుస్తకాలపై జగన్ ఫొటోలను ముద్రించడాన్ని సమర్థించుకున్నారు. ఇది ఎన్నికల సమయంలో వైసీపీ గ్రామస్థాయి ఓటు బ్యాంకును తుడిచి పెట్టేసింది.ఈ నేపథ్యంలోనే ప్రజల నాడినితెలుసుకున్న టీడీపీ అధినేత చంద్రబాబు.. తాము అధికారంలోకి వస్తే.. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు ను రద్దు చేస్తామని ప్రకటించారు. అదేవిధంగా పట్టాదారు పాసు పుస్తకాలపై జగన్ ఫొటోలను తీసేస్తామని కూడా చెప్పారు. ఆ స్థానంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రాజముద్రను ముద్రిస్తామన్నారు. దీనిపై కొన్నాళ్లుగా గ్రామస్థాయిలో రైతుల నుంచి పెద్ద ఎత్తున డిమాండ్లు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం ఏర్పడిన.. 18 నెలల తర్వాత కూడా ఇంకా నిర్ణయం తీసుకోలేదని మీడియాలోనూ వార్తలు వస్తున్నాయి. వీటిని గమనించిన ప్రభుత్వం గత మూడు మాసాలుగా తీవ్ర కసరత్తు చేసింది.ముఖ్యంగా న్యాయపరమైన వివాదాలు రాకుండా.. రైతులకు నష్టం రాకుండా కూడా సలహాలు, సూచనలు తీసుకుని తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. సోమవారం జరిగిన మంత్రి వర్గ సమావేశంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా ఇచ్చిన పట్టాదారు పాసుపుస్తకాలపై జగన్ ఫొటోలను తొలగించాలని.. సీఎం చంద్రబాబు, మంత్రివర్గం కూడా తీర్మానించింది. దీని ప్రకారం.. రాష్ట్ర వ్యాప్తంగా వేల మందికి ఇచ్చిన పాసు పుస్తకాలను వెనక్కి తీసుకుని వాటి స్థానంలో కొత్తగా పాసుపుస్తకాలు ఇవ్వాలని నిర్ణయించింది. అదేవిధంగా రీసర్వేను తిరిగి కొనసాగించాలని కూడా ప్రభుత్వం నిర్ణయించింది.

**కొత్త పాస్ పుస్తకాలు ఇచ్చేందుకు..** ముఖ్యంగా జగన్ ఫొటోలు తీసేసేందుకు సుమారు 50-70 కోట్ల రూపాయల వరకు ఖర్చవుతుందని ప్రాథమికంగా నిర్ణయించారు.

# సమన్వయ లోపంతో దుర్గ గుడిలో విద్యుత్ అంతరాయం

- తప్పు చేసిన వారిపై చర్యలు తప్పవు
- భక్తుల మనోభావాలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట
- దుర్గగుడి ఘటనపై రాజకీయ విమర్శలు దురదృష్టకరం
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్



**మంగళగిరి,డిసెంబర్ 30 (వార్తాప్రభ) :** విజయవాడలోని దుర్గగుడిలో విద్యుత్ అంతరాయం అంశాన్ని కొందరు రాజకీయం చేయడం దురదృష్టకరమని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. మంగళవారం నాడు తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మంత్రి గొట్టిపాటి మాట్లాడారు. విజయవాడ కనకదుర్గమ్మ గుడిలో సుమారు 15 నిమిషాల పాటు విద్యుత్ అంతరాయం కలగడానికి గల కారణాలపై దేవాదాయ, విద్యుత్ శాఖాధికారులతో సమావేశం నిర్వహించినట్లు మంత్రి గొట్టిపాటి తెలిపారు. విద్యుత్ అంతరాయం విషయం తన దృష్టికి రాగానే... యుద్ధప్రాతిపదికన విద్యుత్ సరఫరా పునరుద్ధరిచామని వెల్లడించారు. అధికారుల మధ్య సమన్వయం లోపం వల్లే దుర్గ గుడిలో కరెంట్ సరఫరా నిలిచి పోయిందన్నారు. దీనిపై వెంటనే నివేదిక ఇవ్వాలని ఉన్నతాధికారులను ఆదేశించినట్లు స్పష్టం చేశారు. ఈ ఘటనకు సంబంధించి బాధ్యుల మీద చర్యలు తీసుకుంటామని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూస్తామని హామీ ఇచ్చారు. భక్తుల మనోభావాలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మంత్రి గొట్టిపాటి ఉద్ఘాటించారు. జనవరి 6,7 తేదీలో దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో మరోసారి దుర్గ గుడి ఈవో, ముఖ్య అధికారులతో కలిసి సమావేశం కానున్నట్లు మంత్రి గొట్టిపాటి ప్రకటించారు. సమన్వయ లోపం వల్ల జరిగిన ఈ చిన్న పొరపాటును పట్టుకొని రాజకీయ విమర్శలు చేయడం తగదని మంత్రి గొట్టిపాటి హితవు పలికారు. ప్రతీ చిన్న విషయాన్ని కూడా రాజకీయ అవసరాలకు వినియోగించుకోవడం వైసీపీ నాయకులకు అలవాటుగా మారిపోయిందని విమర్శించారు. సనాతన ధర్మానికి మాత్రమే కాకుండా ఏ ధర్మానికైనా.. కూటమి ప్రభుత్వంలోనే న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్షలకు తగ్గట్టుగా అద్దంకి, కందుకూరు నియోజకవర్గాలను ప్రకాశం జిల్లాలో కలపడం ఎంతో సంతోషదాయకమని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతూ.. జిల్లాల పునర్విభజన జరిగిందన్నారు. పాదయాత్రలో మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీ ప్రకారం కందుకూరు, అద్దంకిని ప్రకాశం జిల్లాలో కలిపినట్లు పేర్కొన్నారు. 2012 నుంచి అద్దంకి రెవెన్యూ డివిజన్ కోసం పోరాడుతుండగా... కూటమి ప్రభుత్వంలో సాకారమైనట్లు మంత్రి గొట్టిపాటి తెలిపారు. అద్దంకిని రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు సహకరించిన సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్, రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్ తో పాటు మంత్రి వర్గ ఉపసంఘానికి మంత్రి గొట్టిపాటి కృతజ్ఞతలు తెలిపారు.






# వైద్య సిబ్బంది, ప్రజల తీరు మారాలి

- వైద్య సిబ్బంది, రాష్ట్ర ప్రజలకు మంత్రి సత్యకుమార్ యాదవ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు




**అమరావతి, డిసెంబర్ 30 (వార్తాప్రభ) :** సమగ్ర ప్రజారోగ్య భద్రత సాధనకు వైద్యులు, ఇతర సిబ్బంది తీరు మారాలని, దీంతో పాటు ప్రజల ఆచార వ్యవహారాలు, జీవనశైలిలో సమగ్ర మార్పు రావాలని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆకాంక్షించారు. ఈ దిశగా అందరూ నూతన సంవత్సరం సందర్భంగా సంకల్పం తీసుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. వైద్య సిబ్బందికి, రాష్ట్ర ప్రజలకు మంత్రి నూతన శుభాకాంక్షలు

- 7లో

# అక్రిడిటేషన్, మీడియా కార్డులకు ఎలాంటి తేడా లేదు..

- ఆందోళన వద్దు, మీతో నేనున్నా
- డెస్క్ జర్నలిస్టులకు మంత్రి పొంగులేటి హామీ



**హైదరాబాద్,డిసెంబర్ 30 (వార్తాప్రభ) :** అక్రిడిటేషన్ కార్డులకు, మీడియా కార్డులకు ఎలాంటి తేడా లేదని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వ పరంగా అక్రిడిటేషన్ కార్డుదారులకు వర్తించే ప్రతి ప్రయోజనం మీడియా కార్డు దారులకు కూడా వర్తిస్తుందని ఈ విషయంలో డెస్క్ జర్నలిస్టులు ఎలాంటి అపోహలకు గురికావద్దని జీవో 252లో మార్పులు చేసి లిఖితపూర్వకంగా ఇస్తామని హామీ ఇచ్చారు. మంగళవారం నాడు సచివాలయంలో తనను కలిసిన డెస్క్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ప్రతినిధులతో మంత్రిగారు వివిధ అంశాలపై చర్చించి వారి సందేహాలను తీర్చారు. కొంతమంది అపోహలకు గురిచేసే ప్రయత్నం చేస్తున్నారు. మీరు వాటిని నమ్మకండి. ఎలాంటి పక్షపాతం లేదు. మీరెవరూ ఆందోళన చెందొద్దు. మీతో నేనున్నాను. రెండు విభాగాలుగా చూడాలన్న ఆలోచన కాదు. ప్రభుత్వ పరంగా అన్ని సంక్షేమ పథకాలను వర్తింపచేస్తాం. అర్హులైన, నిజమైన జర్నలిస్ట్‌లకు మేలు చేయాలన్న సంకల్పం, సదుద్దేశంతో తీసుకున్న నిర్ణయం. తెలంగాణ రాష్ట్రంలో మినహా దేశంలో ఇంత పెద్దమొత్తంలో అక్రిడిటేషన్ కార్డులు ఇస్తున్న రాష్ట్రం మరొకటి లేదు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన వెంటనే రాష్ట్రంలోని అన్ని జర్నలిస్ట్ సంఘాలతో సమావేశం నిర్వహిస్తామని ఆ సమావేశానికి డెస్క్ జర్నలిస్ట్‌లను కూడా ఆహ్వానిస్తామని అందరి అభిప్రాయాలను, సలహాలను సూచనలను తీసుకొని జర్నలిస్ట్‌లకు మరింత ప్రయోజనం చేకూరే విధంగా జీవో 252లో మార్పులు, చేర్పులు చేస్తామని హామీ ఇచ్చారు. టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు రాజశేఖర్, నవీన్ ఆధ్వర్యంలో మంత్రిగారిని కలిసిన వారిలో ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉపేందర్, మస్తాన్, నాయకులు నిస్సార్, విజయ, రాజారాం, స్పోర్ట్స్ జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు కృష్ణ, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# శాంతి భద్రతలకు అధిక ప్రాధాన్యం

● నేరాలు కొంత తగ్గుదల ● నూతన సంవత్సర వేడుకలలో హద్దు మీరితే చర్యలే ● జిల్లా ఎస్పీ బిందు మాధవ్



**కాకినాడ,డిసెంబర్ 30 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లాలో శాంతి భద్రతలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు కాకినాడ జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ జి బిందు మాధవ్ చెప్పారు. 2025లో కొంత శాతం నేరాలు తగ్గడానికి వివిధ రూపాల్లో పోలీసులు చేసిన కృషి ఫలించిందని ఎస్పీ వెల్లడించారు. 2026 నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలోశాంతిభద్రతలకు విఘాతం కలగకుండా నెరవేర్చుకో వాలని ఎస్పీ సూచించారు. డిసెంబర్ 31వ తేదీ బుధవారం రాత్రి మద్యం తాగి వాహనాల ద్వారా శబ్ద కాలుష్యం నిర్వహించి రోడ్లపై తిరిగిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని బిందు మాధవ్ హెచ్చరి ంచారు. మంగళవారం కాకినాడలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో 2025 సంవత్సరానికి సంబంధించి వార్షిక నివేదికను విలేకరులకు వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ గత సంవత్సరం కన్నా 2025లో నేరాల సంఖ్య తక్కువగా ఉందన్నారు. ఆస్తి నేరాలు 738 జరగా ప్రస్తుతం వేయి నమోదుతో 35.50 శాతం పెరిగాయన్నారు. వీటి రికవరీలో ముందంజలో ఉన్నామని తెలిపారు. ఎప్పటికప్పుడు రౌడీషీటర్లు, దొంగతనాలు చేసే వారిపై దృష్టి సారించి 229 మందిపై కేసులు నమోదు చేసామన్నారు. గత సంవత్సరం 105 మందిపై కేసు నమోదు చేయగా ప్రస్తుత సంవత్సరం వారి పట్ల అప్రమత్తంగా జిల్లా వ్యాప్తంగా పోలీసులు దృష్టి సారించారని తెలిపారు. అపహరణకు గురైన బంగారం, వెండి, ఇతర వస్తువుల రికవరీలో పురోగతి సాధించినట్లు తెలిపారు. ఈ సంవత్సరం 5.215 గ్రాముల బంగారం. 92. 401 గ్రాముల సిల్వర్ రికవరీ చేసి బాధితులకు అప్పగించినట్లు చెప్పారు. అలాగే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు గత సంవత్సర 65 నమోదు కాగా ప్రస్తుతం 46 కేసులు మాత్రమే నమోదు అయ్యాయన్నారు. ముఖ్యంగా సైబర్ క్రైమ్లో సుమారు14 కోట్ల రూపాయల వరకు కోల్పోగా తక్షణం ఫిర్యాదు చేయడంలో బాధితుల ముందుకు రాకపోవడంతో రికవరీ చేయడం కష్టమైందని తెలిపారు . సైబర్ క్రైమ్లో భాగంగా జాతీయ బ్యాంకులు అయితే రికవరీకి ఎక్కువ అవకాశమని అదే విదేశీ బ్యాంక్ అయితే రికవరీ కష్టమవుతుందన్నారు. నిజానికి సైబర్ నేరాల నియంత్రణలో మెరుగు కనబరిచిన సిబ్బందిని ఆయన అభినందించారు. గతంలో 2715 నేరాలు జరగా, ప్రస్తుత సంవత్సరం 1739 నేరాలు మాత్రమే జరిగాయన్నారు. బాధితులకు 95.24 లక్షల రూపాయలు రికవరీ చేసినట్లు తెలిపారు. మహిళల భద్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టమన్నారు. గుడ్ టచ్ బి బ్యాడ్ టచ్ పైన 1676 అవగాహన సదస్సులు నిర్వహించామన్నారు. గత సంవత్సరం అత్యాచార కేసులు 19 నమోదు కాగా ప్రస్తుత సంవత్సరం 10 మాత్రమే నమోదయ్యాన్నారు. అలాగే వరకట్నం వేధింపులు తగ్గాయని వివరించారు. ఆస్తి సంబంధిత నేరాల్లో గత సంవత్సర 57% నమోదు కాగా రికవరీ 62 శాతానికి పెరిగిందని, వాటి విలువ ఐదు కోట్ల 60 లక్షల 20వేల 79 రూపాయలుగా ఉందన్నారు. రోడ్డు ప్రమాద భద్రత గతం కన్నా 22% తగ్గిందని తెలిపారు. ముఖ్యంగా టెక్నాలజీతో నేర నియంత్రణ గణనీయంగా పర్యవేక్షించడం జరుగుతుందని, ప్రతి నిత్యం 18 డ్రోన్లతో నిఘా, 4418 పైగా సీసీ కెమెరాలు, బాడీ బార్న్ కెమెరాలతో పరివేక్షణ, స్మార్ట్ పార్కింగ్ అలర్ట్ సిస్టం అమలు తదితర అంశాల్లో కాకినాడ జిల్లా పోలీసులు జిల్లా వ్యాప్తంగా నేర, అసాంఘిక చర్యలు జరగకుండా పర్యవేక్షించడంలో ముందంజలో ఉన్నారని ఎస్పీ బిందు మాధవ్ తెలిపారు. ఈ సమావేశంలో కాకినాడ డిఎస్పీ మనీష్ దేవరాజ్ పాటిల్, పెద్దాపురం డిఎస్పి డి శ్రీహరి రావు, ఏఎస్పి ఎస్ శ్రీనివాసరావులతో బాటు జిల్లాలోని సిఐలు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులతో రద్దుగా వెంకటేశ్వర స్వామి దేవాలయం



**తిరువూరు,డిసెంబర్ 30 (వార్తాప్రభ) :** తిరువూరు ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీ వెంకటాచల స్వామి దేవాలయంలో తెల్లవారుజాము నుండి స్వామివారి దర్శనానికి బారులు తీరిన భక్తులు ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయాల ప్రాంగణాలు సుగంధ ద్రవ్యాలతో పూలతో ప్రత్యేక అలంకరణలు చేశారు హరిదాసులు హరినామ స్మరణ తో ఆలయాలు మారుమోగాయి ఉత్తర ద్వారం ద్వారా భక్తులు స్వామివారిని దర్శించుకుని పరవశించారు ముక్కోటి ఏకాదశి ఆలయానికి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా వెంకటేశ్వర స్వామి గుడి చైర్మన్ పర్వతం శ్రీనివాసరావు ఆలయకమిటీ సభ్యులు దగ్గరుండి సౌకర్యాలు కల్పించారు ఆలయం వద్ద ఎటువంటి తొక్కి సలాట జరగకుండా ఉన్నత అధికారుల ఆదేశాలతో ఎస్సై శాతకర్ణి ఎస్సై కృష్ణారెడ్డి పోలీస్ సిబ్బందితో కలిసి బందోబస్తు ఏర్పాటు చేశారు

## డాక్టర్ పెనుమల్లి నాగేశ్వరరావు స్వామి ఇరుముడిస్వామి ఆహ్వానం

**తిరువూరు,డిసెంబర్ 30 (వార్తాప్రభ) :** శరణం అయ్యప్ప స్వామి శరణం అయ్యప్ప నమో వెంకటేశాయ నమో శ్రీనివాసాయ శరణ అయ్యప్ప స్వామి శరణం హరిహరపుత్ర శరణం ఎన్టీఆర్ జిల్లా తిరు వూరు జయ కృష్ణ హాస్పటల్ అధినేత డాక్టర్ పెనుమల్లి నాగేశ్వరరావు స్వామి ఆహ్వానం అయ్యప్ప స్వాములకు భక్తులకు అమ్మవారి భక్తులకు వెంకటేశ్వర స్వామి భక్తులకు 31-12-25 బుధవారం ఉదయం10 గంటలకు అయ్యప్ప స్వామి గుడి ఆవరణలో గురు స్వామి మూర్తి స్వామి ఆధ్వర్యంలో ఇరుముడి కార్యక్రమానికి మీ అందరికీ ఆహ్వానం తప్పనిసరిగా ఆహ్వానం అందుకొని రావలసిందిగా ప్రార్థిస్తున్న

## షట్ చక్ర వ్యూహం పన్నుతున్న వైసిపి



**విస్సన్నపేట,డిసెంబర్ 30 (వార్తాప్రభ) :** తిరువూరు నియోజకవర్గ పరిధిలో గ్రామ గ్రామాన ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ యూత్ తదితర పోస్టుల నియామకంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పూర్వవైభవాన్ని సంతరించుకునేందుకు రాబోయే ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా షట్ చక్ర వ్యూహాన్ని పోల్ మేనేజ్మెంట్ లో అపార అనుభవం కలిగిన వారి సలహా సంప్రదింపులతో నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో పుట్రేల రోడ్డులోని లక్కీ గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్ నందు సమావేశం అయినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం అందుతోంది. తిరువూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ నల్లగట్ల స్వామిదాస్,జడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి, జిల్లా లీగల్ సెల్ కార్యదర్శి సిరసాని ప్రకాష్, పట్టణ పార్టీ అధ్యక్షులు ఎన్వి కుటుంబరావు, గొర్రె లాజర్, సహకార సంఘం మాజీ అధ్యక్షులు మేకల రవి, కలగర మాజీ సర్పంచ్ కోపూరి తిరుపతిరావు తదితరులు రహస్యంగా సమావేశం అయ్యారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వైసీపీ పెద్దలు



**విస్సన్నపేట,డిసెంబర్ 30 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుని ఇంట జరిగిన వివాహ వేడుకలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్ది రెడ్డి సూర్యనారాయణ రెడ్డి హాజరై నూతన వధూవరులకు ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఓలేటి దుర్గారావు మాజీ ఎంపీపీ పిఎం వనజాక్షి రాజేష్ దంపతులు, పట్టణ పార్టీ అధ్యక్షులు ఎన్వి కుటుంబరావు, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## కానుమోలు జడ్పీహెచ్ స్కూల్ నందు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం



**హనుమాన్ జంక్షన్,డిసెంబర్ 30 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం కానుమోలు జడ్పీహెచ్ స్కూల్ నందు వాసన్ ఐ కేర్ హాస్పిటల్ సహకారంతో లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమాన్ జంక్షన్ అధ్యక్షుడు లయన్ పంచకర్ల రమేష్ చక్రవర్తి పి ఎం జె ఎఫ్ మద్దతుతో విద్యార్థిని విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. మొత్తం 186 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. 20 మంది విద్యార్థులకు కంటి చూపు సమస్య ఉన్నట్లు గుర్తించారు. వారికి ఉచిత కళ్ళజోళ్ళు పంపిణీ చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మాకినేని శ్రీనివాసరావు, కోశాధికారి లయన్ అక్కినేని రాఘవేంద్రరావు, లయన్ ఎన్ వి ఎస్ శర్మ, లయన్ అక్కినేని శ్రీనివాస ఫణీంద్ర, జడ్పీహెచ్ స్కూల్ ప్రధాన ప్రధాన ఉపాధ్యాయురాలు ఎస్ పద్మజ, వాసన్ నేత్ర సంరక్షణ మార్కెటింగ్ మేనేజర్ వి వినోద్ రెడ్డి, ఆప్తల్మాలజిస్ట్ ఎం ప్రభాస్, ఆప్టికల్స్ బి నాగబాబు, ఆప్తల్మాలజిస్ట్ ఎస్ హిమబిందు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఆస్తులు అన్యాక్రాంతం కానివ్వము..

● క్లస్టర్ కు మేము వ్యతిరేకం కాదు ● ప్రభుత్వమే భూమి సమకూర్చాలి ● తేల్చి చెప్పిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం





**పెడన,డిసెంబర్ 30 (వార్తాప్రభ) :** మున్సిపల్ ఆస్తులు అన్యాక్రాంతం కానివ్వబోమని మున్సిపల్ కౌన్సిల్ స్పష్టం చేసింది. చైర్పర్సన్ కటకం నాగకుమారి అధ్యక్షతన మంగళవారం కౌన్సిల్ అత్యవసర సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా అజెండాలోని ఆరు అంశాలను సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. అనంతరం జరిగిన చర్చలో సీనియర్ కౌన్సిలర్ కటకం ప్రసాద్ మాట్లాడుతూ కాలంకారీ క్లస్టర్ కోసం మున్సిపల్ ఆస్తులను ధారాధత్తం చేయబోమని అన్నారు. ఈ అవసరం కోసం భూమి కావాలని సంబంధిత వ్యక్తులు ఎవరూ కూడా తమకు అర్జీ ఇవ్వలేదని అన్నారు. డంపింగ్ యార్డ్ కోసం కేటాయించిన స్థలం స్థానిక ప్రజలకు ఇళ్ల స్థలాల కోసం కేటాయించామని తెలిపారు. స్థానిక కూటమి నాయకుల చర్యలు వల్ల బీపీఎల్ కుటుంబాలకు ఇళ్ల స్థలాలు దక్కకుండా పోయాయని ఇందుకు కూటమి మీద నాయకులు బాధ్యత వహించాల్సిందేనని అన్నారు. బాధితులందరితోటి తాము త్వరలోనే ఆందోళన నిర్వహిస్తామని కటకం చెప్పారు. క్లస్టర్ కు భూమి ఇవ్వబోమని కౌన్సిల్ చేసిన తీర్మానాన్ని ప్రభుత్వం కూడా ఆమోదించటం హర్షనీయమన్నారు. భూమి కేటాయించడానికి మాత్రమే తాము వ్యతిరేకమని క్లస్టర్ ఏర్పాటుకు తాము పూర్తి అనుకూలమని అన్నారు. గ్రూప్ సభ్యుడు గరిక ముక్కు చంద్రబాబు మాట్లాడుతూ పేద ప్రజలకు పట్టాలు దక్కకుండా చేసిన వారికి ప్రజాక్షేత్రంలో ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు. మరో సభ్యుడు మెట్ల గోపి ప్రసాద్ మాట్లాడుతూ మున్సిపల్ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా ప్రభుత్వమే 10 ఎకరాల భూమి కొనుగోలు చేసి కస్టర్కు కేటాయించాలని సూచించారు. జనసేన సభ్యురాలు మట్ట శివపావని మాట్లాడుతూ పట్టణంలో పారిశుద్ధ్యం అధ్వానంగా తయారైంది ఆరోపించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కొండయ్య వైస్ చైర్మన్ మహమ్మద్ ఖాజా సభ్యులు బాబూలాల్ పిచిక సతీష్ బాబు జయేష్ తదితరులు పాల్గొన్నారు

# పల్లె పండుగ 2.0 గ్రామీణాభివృద్ధికి నూతన ఊపిరి

-మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంకి వీరాస్వామిన్



**నందిగామ,డిసెంబర్ 30 (వార్తాప్రభ) :** స్థానిక శాసన సభ్యురాలు, ప్రభుత్వ విప్ సోదరి తంగిరాల సౌమ్య ఆదేశానుసారం మండలం పరిధిలోని తక్కెలపాడు గ్రామంలో సచివాలయానికి సిసి రోడ్లకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంకి వీరస్వామిన్ మంగళవారం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా వీరస్వామిన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ 2.0 కార్యక్రమంలో భాగంగా, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎం ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధులతో సిమెంటు రోడ్లను నిర్మించుకోవడం జరుగుతుందన్నారు. పల్లె పండుగ 2.0 కార్యక్రమం ద్వారా గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగుపడటమే కాకుండా, ఉపాధి అవకాశాలు పెరిగి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ప్రత్యేకంగా నందిగా మండలానికి అదనంగా నిధులు మంజూరు చేయించి గ్రామాల అభివృద్ధికి తోడ్పడుతున్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యకు వీరంకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గరిమడి శ్రీనివాసరావు, యూనిట్ ఇంచార్జ్ గరిమెడి సురేష్, మాజీ ఎంపీటీసీ దోమలూరి రామచంద్రరావు, కూటమినాయకులు గరిమెడి సత్యనారాయణ, గర్మిడి రమేష్, గరిమెడి ప్రభాకర్ రావు, మార్కుపూడి అప్పారావు, వేల్పుల ప్రభాకర్ రావు, మార్కపూడి సంగయ్య ,బిపంచాయతీరాజ్ డి.ఇ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కృష్ణా ఆలయం లో ఘనంగా ఉత్తర ద్వార దర్శనం



**ప్రొద్దుటూరు,డిసెంబర్ 30 (వార్తాప్రభ) :** ధనుర్మాసంలో విశిష్ట దినమైన వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ప్రొద్దుటూరు శ్రీకృష్ణ ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు జరిగినది. భక్తాదులు విశేషంగా పాల్గొని తిరుప్పావై పూజా కార్యక్రమాలను కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమమునకు శ్రీకృష్ణాలయం యాదవ సేవా సంఘం అధ్యక్షుడు దాసరి బాల సుబ్బరాయుడు యాదవ్ పర్యవేక్షణలో ఉత్తర ద్వార దర్శనం వైభవోపేతంగా జరిగింది. భక్తులు విశేషంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షుడు పామిడి రామసుబ్బన్న యాదవ్, నాలి కృష్ణారెడ్డి యాదవ్, బత్తల నాగన్న యాదవ్, గౌరవాధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్, ఉపాధ్యక్షుడు వి.బాలపుల్లయ్య,వి భాస్కర్ , కార్యదర్శి రమణ, కోశాధికారి వేంకటయ్య, నాయకులు మూరబోయిన శ్రీనివాసులు, రామ్మోహన్, సంగటి రవీంద్రా యాదవ్, పి.సత్యనారాయణ,జయచంద్ర, వేంకట సుబ్బయ్య తదితర కార్యవర్గ సభ్యులందరూ పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలు జానకీ పతి మురళి స్వామి పర్యవేక్షణలో జరిగినవి.

## ఉత్తర ద్వారంలో దర్శనమిస్తున్న వేణుగోపాలస్వామి..



**పెనుగంచిప్రోలు, డిసెంబర్ 30 (వార్తాప్రభ) :** వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని పెనుగంచిప్రోలు పట్టణంలోని మునేరు క్యాజ్ వే ప్రక్కన వేం చేసి ఉన్న రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాల స్వామి వారు ఉత్తర ద్వారంలో మంగళవారం భక్తులకు దర్శనమిస్తున్నారు. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని వేకువ జాము న స్వామివార్లకు అమ్మవార్లకు పంచామృతాలతో అభిషేకం నిర్వహించినట్లు. ప్రత్యేక అలంకారంలో రుక్మిణి సత్యభామ సమేత సంతానం వేణుగోపాలస్వామి తో పాటు స్వామి వారి సుదర్శన చక్రం, గోదాదేవి భక్తులకు దర్శనమిస్తున్నట్లు. కావున యావన్మంది భక్తులు స్వామివారిని ఉత్తర ద్వారంలో దర్శించుకొని తీర్థ ప్రసాదాల స్వీకరిస్తూ న్నట్లు అలయ అర్చకులు పరాంకుశం బాలకృష్ణ చార్యులు, వంశ పరంపర ధర్మ కర్త కొమరగిరి రఘు రామారావు తెలియజేశారు.

## ప్రముఖ సామాజిక వేత్త డా.విజయ శ్రీ ని వరించిన వివేకానంద లైఫ్ టైం అచ్చీవ్మెంట్ అవార్డు



**ఏలూరు,డిసెంబర్ 30 (వార్తాప్రభ) :** తెలుగు రాష్ట్రాల్లో నిరంతరం తన సామాజిక సేవా కార్యక్రమాలతో మన్ననలు పొందుతున్న ప్రముఖ సామాజిక వేత్త డా.విజయశ్రీ రొద్దా (బుజ్జమ్మ) కి ఘన సన్మానం జరిగింది. శ్రీ మానికి రెడ్డి హెల్త్ కేర్ ఫౌండేషన్ వారి సమక్షంలో జరిగిన ఈ గౌరవ ప్రతిష్టకమైన అవార్డు ను డా.విజయశ్రీ ( బుజ్జమ్మ ) కి పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానికి రెడ్డి ఫౌండేషన్ వారు తన సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ అవార్డు నాపై బాధ్యతను మరింత పెంచింది. రెట్టింపు ఉత్సాహంతో ముందు మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపడతాను అని డా.విజయ శ్రీ రొద్దా (బుజ్జమ్మ )ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మానికిరెడ్డి హెల్త్ కేర్ ఫౌండేషన్ వారు సామాజిక రంగాల ప్రముఖులు పాల్గొని ఆమెను అభినందించారు.

## లక్ష్మీకావ్యశ్రీని అభినందించిన ఎమ్మెల్యే సౌమ్య



**నందిగామ,డిసెంబర్ 30 (వార్తాప్రభ) :** మంగళవారం స్థానిక కాకాని నగర్లోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయంలో ప్రముఖ వ్యాపారి చల్ల గాంధీ మనుమరాలు చల్ల లక్ష్మీకావ్యశ్రీ చార్టెడ్ అకౌంటెన్సీ పూర్తి చేసి డిగ్రీ పట్టా పొందిన సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ను మర్యాదపూ ర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గారు లక్ష్మీకావ్యశ్రీని శాలువాతో ఘనంగా సన్మాని ంచి, ఆమెకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. కష్టపడి చదివి చార్టెడ్ అకౌంట్ వంటి ప్రతిష్టాత్మక అర్హత సాధించడం యు వతకు ఆదర్శంగా నిలుస్తుందని ఆమె అన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు,రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ యేచూరు రామకృష్ణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ప్రసాదం వితరణ



**అమలాపురం,డిసెంబర్ 30 (వార్తాప్రభ) :** అమలాపురం పట్టణంలో వెంచేసి ఉన్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం ముక్కోటి సందర్భంగా దాతలు చిక్కాల రాంబాబు కుటుంబ సభ్యులు, 19 వ వార్డు కౌన్సిలర్,కిమ్స్ ఎంప్లాయ్ కోనసీక రామచంద్రరావు దంపతులు ధనసహాయంతో ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా వాటిని ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ పేరూరి విజయలక్ష్మి అభినందించి స్వామివారి దర్శనం చేయించి ప్రసాద వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా ట్రస్టు బోర్డు చైర్మన్ పేరూరు విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రతి మంగళవారం భక్తుల విరాళములచే ప్రసాద వితరణ చేయబడును గోత్ర నామములతో పూజ చేయబడును అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఏ పీ ఆర్ డి సి డైరెక్టర్ గరికిపాటి శివ శంకర్ చేతుల మీదగా వృద్ధులకు నిత్యవసర సరుకులు



**హనుమాన్ జంక్షన్,డిసెంబర్ 30 (వార్తాప్రభ) :** సమాజంలో సేవే పరమావధిగా ముందుకు సాగుతున్న రాణా వెల్ఫేర్ సొసైటీ మరోసారి తన సామాజిక బాధ్యతను చాటుకుంది. రాణా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సుంకర సాంబశివరావు రాయల్ ఆధ్వర్యంలో హైదరాబాద్ కు చెందిన మేడిది సుబ్బయ్య ట్రస్ట్ చైర్మన్ ఎం. వెంకటేశ్వర్రావు ఆర్థిక సహకారంతో బాపులపాడు మండలం పెరికిడు వంతెన సమీపంలో నివాసముంటున్న వృద్ధ దంపతులు పడాల కామయ్య కు నెలకు సరిపడే నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సేవా కార్యక్రమాన్ని గన్నవరం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, ఆంధ్రప్రదేశ్ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గరికిపాటి శివశంకర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా శివ శంకర్ మాట్లాడుతూ నిస్వార్థ సేవా భావనతో, అవసరంలో ఉన్నవారికి అండగా నిలుస్తూ రాణా వెల్ఫేర్ సొసైటీ చేపడుతున్న ఈ కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని, వృద్ధాప్యంలో తోడుగా నిలిచే చేయి ఎంత విలువైనదో మరోసారి ఈ కార్యక్రమం గుర్తుచేసింది అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు గోట్టాపు ప్రవీణ్, అంబల్ల వెంకట రంగారావు, తెర్లి వెంకటేశ్వరరావు, బండారు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధికార ప్రతినిధిగా కూనసాని



**కృత్తివెన్ను,డిసెంబర్ 30 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా టిడిపి అధికార ప్రతినిధిగా కూనసాని వెంకటరత్నరావు(చిన్న)ను నియమికం జరిగింది ఈయన గతంలో ఉమ్మడి తెలుగు యువత సెక్రటరీ జిల్లా సెక్రెటరీ కృష్ణాజిల్లా ఆర్గనైజ్ సెక్రటరీ క్లస్టర్ ఇంచార్జిగా పని చేశారు కృష్ణాజిల్లా అధికార ప్రతినిధిగా అవకాశం కల్పించిన పెడన శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ కు మండల నాయకులు కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు

## ఘనంగా గ్రామోత్సవం



**పెనుగంచిప్రోలు, డిసెంబర్ 30 (వార్తాప్రభ) :** ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా పెనుగంచిప్రోలు లోని శ్రీ గోపయ్య సమేత తిరుపతమ్మ అమ్మవారికి గ్రామోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప కమిషనర్ మరియు కార్య నిర్వహణాధికారి. బి. మహేష్ రెడ్డి,ఏ ఈ ఓ. జంగం శ్రీనివాసరావు, కార్యనిర్వాహక ఇంజనీర్ విభాగం ఈ.ఈ. డి రమా,.ఆలయ ప్రధాన అర్చకులు మర్రే బోయిన గోపి బాబు, సూరిబాబు,ద్వారకా, శ్రీనివాస్,ఏ. ఇ. లు రాజు,అరవింద్,సూపర్డింటెంట్ రాజు మరియు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు..

## తిరుమల తరహాలో యాదగిరిగుట్ట ఆలయంలో ప్రత్యేక సేవలు

### యాదగిరిగుట్ట క్షేత్రంలో భక్తుల కోసం పలు కొత్త సేవలు అందుబాటులోకి



**యాదగిరిగుట్ట, డిసెంబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రతి బుధవారం తోమాల సేవ సరికొత్తగా తులాభారం సేవ నేటి నుంచి ప్రతిరోజూ సాయంత్రం సహస్ర దీపాలంకరణ సేవ ఫిబ్రవరి నుంచి వాహన సేవలుతెలంగాణలో ప్రఖ్యాత పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలోనూ తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) తరహాలో ఆర్జిత సేవలను ప్రారంభించేందుకు అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ సేవలలో కొన్నిటిని వైకుంఠ ఏకాదశి నుంచి, మిగతా వాటిని ఫిబ్రవరి నెల నుంచి దశలవారీగా భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులు భావిస్తున్నారు. కొత్తగా ప్రవేశపెట్టనున్న సేవల్లో భాగంగా ముందుగా తోమాల సేవను ప్రారంభించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ సేవ ప్రతి బుధవారం ఉదయం 6.15 నుంచి 6.45 గంటల వరకు నిర్వహించనున్నారు. దంపతులు కలిసి పాల్గొనే ఈ సేవకు టికెట్ ధరను రూ.500గా నిర్ణయించారు. భక్తులు స్వామివారికి తోమాల సమర్పించి ప్రత్యేక ఆశీర్వాదాలు పొందే అవకాశం ఉంటుంది. ఇప్పటి వరకు ఉన్న విధానానికి భిన్నంగా తులాభారం సేవను సరికొత్తగా రూపొందించారు. ఈ సేవలో అవసరమైన నాణేలు, బెల్లం వంటి వస్తువులను ఆలయ అధికారులు స్వయంగా అందుబాటులో ఉంచనున్నారు. దీంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా తులాభారం నిర్వహించుకునే అవకాశం కలగనుంది. వైకుంఠ ఏకాదశి తర్వాత ప్రతిరోజూ సాయంత్రం సహస్ర దీపాలంకరణ సేవను ప్రారంభించనున్నారు. ఈ సేవకు టికెట్ ధర రూ.500గా నిర్ణయించగా, ఇందులో పాల్గొన్న భక్తులకు రెండు లడ్డూ ప్రసాదాలను ఉచితంగా అందజేయనున్నారు. ఇక ఇప్పటివరకు రథసప్తమి రోజుకే పరిమితమైన సూర్యప్రభ వాహన సేవను ఇకపై ప్రతి ఆదివారం ఉదయం 7.00 నుంచి 7.30 గంటల వరకు నిర్వహించనున్నారు. దంపతుల కోసం ఈ సేవ టికెట్ ధరను రూ.1,000గా నిర్ణయించారు. ఈ సేవలో పాల్గొనే భక్తులకు ఒక శాలువా, కనుమను ప్రసాదంగా అందజేస్తారు. అలాగే ఆలయ చరిత్రలో తొలిసారిగా చంద్రప్రభ వాహన సేవను కూడా ప్రారంభించనున్నారు. ఈ సేవకు కూడా టికెట్ ధర రూ.1,000గా నిర్ణయించగా, ప్రత్యేక వాహన సేవ ద్వారా భక్తులకు స్వామివారి దర్శనం కల్పించనున్నారు.వైకుంఠ ఏకాదశి నుంచే తోమాల సేవ, తులాభారం సేవ, సహస్ర దీపాలంకరణ సేవలు అందుబాటులోకి తీసుకువస్తుండగా, 2026 ఫిబ్రవరి 1వ తేదీ (మాఘ శుద్ధ పౌర్ణమి) నుంచి సూర్యప్రభ, చంద్రప్రభ వాహన సేవలను ప్రారంభించనున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. యాదగిరిగుట్టను ఆధ్యాత్మికంగా మరింత అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో అధికారులు తీసుకుంటున్న ఈ నిర్ణయాలపై భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మోకాళ్ళ కీళ్ల నొప్పులను నిర్లక్ష్యం చేయరాదు

**- డాక్టర్ బి.వి.గురునాథశర్మ**




**విజయవాడ, డిసెంబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆధునిక యుగంలో జీవనశైలి మార్పులతో మోకాళ్ళ కీళ్ళ నొప్పులు సాధారణమైనాయి. మోకాళ్ళ కీళ్ళ నొప్పులని నిర్లక్ష్యం చేస్తే కీళ్ళ మార్పిడి చేయవలసి వస్తాయి. మోకాళ్ళ కీళ్ళ నొప్పులు గురించి అవగాహన అత్యంత అవసరం" అని ప్రముఖ ఆర్థోపెడిక్ శస్త్ర వైద్యులు డా౹౹ఎబి.వి. గురునాథశర్మ పేర్కొన్నారు. వాసవ్య నర్సింగ్ హెరీమ్లో డా?సమరం అధ్యక్షతన మంగళవారం జరిగిన ఆరోగ్య సదస్సులో ఆయన "మోకాళ్ళ నొప్పులు " అంశంపై ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ వయస్సు వస్తున్న కొద్దీ కీళ్ళు అరిగిపోవడం, నొప్పులు అనిపించడం సాధారణమైనప్పటికీ సరైన ముందు జాగ్రత్తలు తీసుకుంటే ఆ బాధల నుండి విముక్తి పొందవచ్చు అన్నారు. మోకాళ్ళ కీళ్ళ నొప్పులు కేవలం ఎముకలకి సంబంధించినవే కాకుండా అందులో ఉండే కార్టిలేజ్, లిగమెంట్స్, జాయింట్స్కి సంబంధించిన కండరాల వాపులు కూడా కారణం అవుతాయన్నారు. సాధారణంగా 50సంవత్సరాలు దాటినవారిలో కనబడే కీళ్ళ నొప్పులు ఇప్పుడు చిన్న వయస్సువారిలో కూడా కనబడతున్నాయన్నారు. కీళ్ళకి కలిగే గాయాలు, ఎక్కువ పని, స్థూలకాయం, కీళ్ళల్లో అసాధారణ పరిస్థితి, కండరాలలో బలహీనత, జన్యు సంబంధిత తేడాలు మొదలైనవి కూడా కీళ్ళ నొప్పులకి సంబంధించిన కారణాలన్నారు. కీళ్ళ నొప్పులు ఉన్నవాళ్ళల్లో జాయింట్స్ బిగుసుకుపోవడం, ఎక్కువ చాపలేకపోవడం, గరగర శబ్దం రావడం, వాపు ఉండటం, జాయింట్స్ బలహీనమైపోవడం ఉంటుందన్నారు. సుగరు ఉన్నవాళ్ళల్లో కీళ్ళనొప్పులు త్వరగా వస్తాయన్నారు. కీళ్ళ బలహీనత ఉన్నవాళ్ళల్లో 20-30శాతం మంది కీళ్ళల్లో స్థిరత్వం లేక అకస్మాత్తుగా పడిపోవడం, గాయమవడం ఉంటుందన్నారు. కీళ్ళనొప్పి విషయంలో మొదటిదశలో పెయిన్కిల్లర్స్, ఇతర చికిత్సలు చేయగా, పూర్తిగా అరిగిపోయినప్పుడు కీళ్ళ మార్పిడి చేయవలసి వస్తుందన్నారు. మోకాళ్ళ కీళ్ళ నొప్పుల బాధ గురించి నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. సదస్సులో పాల్గొన్న అనేకమంది పలు ప్రశ్నలడిగి సందేహ నివృత్తి చేసుకున్నారు.

## అగ్రవాల్ సమాజ్ నూతన సంవత్సర మిలన్ వేడుకలు







**హైదరాబాద్: డిసెంబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అగ్రవాల్ సమాజ్ శివరాంపల్లి శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సర మిలన్ వేడుకలు ఆనందోత్సాహాలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం మహారాజ శ్రీ అగ్రసేన్ జీ మహారాజ్‌కు సంప్రదాయబద్ధంగా పూజా అర్చనలు నిర్వహించారు.అనంతరం శాఖ అధ్యక్షులు అనిల్ గోయల్ సభకు హాజరైన సభ్యులకు హృదయపూర్వక స్వాగతం పలుకుత రాబోయే నూతన సంవత్సరానికి ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో ఐక్యత, సహకారం, సేవాభావాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ఆయన తన ప్రసంగంలో హైలైట్ చేశారు.ఈ సందర్భంగా అగ్రవాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షులు అనిరుధ్ గుప్తా, గౌరవ మంత్రిగా వికాస్ కుమార్ కేశాన్, మాజీ అధ్యక్షులు మణీష్ అగ్రవాల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అతిథులు సమాజం ప్రస్తుత, భవిష్యత్ కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తూ, శాఖను సంస్థాగతంగా మరింత చురుకుగా తీర్చిదిద్దేందుకు మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో మురళీనగర్ శాఖ నుండి దినేష్ షహబాజ్‌పురియా, మహేంద్ర సిగ్నోడియా, దినేష్ కేడియా, ఉమేష్ అగ్రవాల్, బహదూర్‌పురా శాఖ నుండి అనిల్ కుమార్ కేడియా, గౌరవ్ సంఘీ, ముకేష్ గణేరీవాల్, రాకేష్ అగ్రవాల్, అనిల్ అగ్రవాల్, రాకేష్ గణేరీవాల్, నరేష్ అగ్రవాల్ లు ప్రత్యేకంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాఖ పదాధికారులు, సభ్యులు, ఉపాధ్యక్షులు లలిత్ కుమార్ అగ్రవాల్, గౌరవ మంత్రి అనిల్ బన్సల్, సంయుక్త మంత్రి సుశీల్ అగ్రవాల్, కోశాధికారి సందేశ్ అగ్రవాల్, కేంద్ర కమిటీ సభ్యులు రాకేష్ కుమార్ జలాన్, సలహాదారులు శ్యామ్ సుందర్ అగ్రవాల్, సుభాష్ అగ్రవాల్, రాజేష్ జైలియా, నవీన్ అగ్రవాల్ తదితర సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ఉచిత మోగా వైద్య శిబిరానికి విశేష స్పందన





**హైదరాబాద్ :డిసెంబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మిర్జాలగూడ జనతా క్లబ్, ముద్రగణం మనోజ్ కుమార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో యశోద ఆసుపత్రి, సోలీస్ కంటి ఆస్పత్రుల సహకారంతో నిర్వహించిన బిపి, షుగర్, దంత, కంటి పరీక్షల శిబిరంలో సుమారు 1000 మంది హాజరై పరీక్షలు చేయించుకున్నారని నిర్వాహకులు తెలిపారు. అర్హులైన 600 మందికి కంటి ఆపరేషన్లతో పాటు కంటి అద్దాలు, రక్త పరీక్షల నమూనా సేకరించామని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జనతా క్లబ్ అధ్యక్షులు రామకృష్ణ, ముద్రగణం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మనోజ్ కుమార్ మాట్లాడుతూ త్వరలో మిర్జాల్‌గూడ లో గల సర్వే నంబర్ 894 లో 418 గజాల స్థలం జనతా క్లబ్ పేరు మీద ఉందన్నారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు చేతుల మీదుగా ఈ స్థలంలో భూమి పూజ చేసి ఆసుపత్రిని నిర్మాణం చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని జనతా క్లబ్ అధ్యక్షులు జి రామకృష్ణ, ముద్రగణం మనోజ్ కుమార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మనోజ్ కుమార్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనతా క్లబ్ అధ్యక్షులు జి రామకృష్ణ, ముద్రగణం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మనోజ్ కుమార్ యాదవ్, జనతా క్లబ్ కార్యదర్శి కేజీ అశోక్ కుమార్, కోశాధికారి పెరుమాళ్, ఉపాధ్యక్షులు షికారి అరవింద్ యాదవ్ తోపాటు సభ్యులు కామేశ్వరరావు, రమేష్, డానియల్ జయరాజ్, అరుణ్ కుమార్, ఎన్ గోపాల్లతోపాటు స్థానిక నాయకులు యశోద ఆసుపత్రి వైద్యులు సోలిస్ కంటి ఆసుపత్రి వైద్యులతో పాటు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## జగద్గిరిగుట్ట కొండపై వైకుంఠ ఏకాదశి సంబరాలు

- ఉత్తర ద్వార దర్శనానికి పోటెత్తిన భక్తజనం
- గోవింద నామస్మరణతో మారుమోగిన క్షేత్రం.
- వేకువజాము నుండే భక్తుల బారులు.





**కుత్బుల్లాపూర్/జగద్గిరిగుట్ట, డిసెంబర్ 30, (వార్తాప్రభ) :** కుత్బులాపూర్ ని యోజకవర్గంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన జగద్గిరిగుట్ట వేంకటేశ్వర స్వామి ఆలయం వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తజన సంద్రమైంది. ముక్కోటి ఏకాదశి వేడుకలు ఆలయ ప్రాంగణంలో అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక శోభతో జరిగాయి. స్వామివారిని దర్శించుకోవడానికి వేకువజాము నుండే భక్తులు భారీగా తరలివచ్చారు.

**ఉత్తర ద్వార దర్శనం - గోవింద నామస్మరణ:** వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామివారు ఉత్తర ద్వార దర్శనం (వైకుంఠ ద్వారం) ద్వారా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం 3:30 గంటల నుండే ఆలయ ద్వారాలు తెరుచుకోవడంతో, గజగజ వణికించే చలిని సైతం లెక్కచేయకుండా భక్తులు కి
క్యూలైన్లలో బారులు తీరారు. స్వామివారి దివ్య మంగళ రూపాన్ని దర్శించుకున్న భక్తులు తన్మయత్వంతో "గోవిందా.. గోవిందా.." అంటూ చేసిన నామస్మరణతో జగద్గిరిగుట్ట కొండంతా మారుమోగిపోయింది.

**ఆధ్యాత్మిక కార్యక్రమాలు:**ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారికి విశేష అభిషేకాలు, అలంకరణలు మరియు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాన్ని రంగురంగుల పుష్పాలతో, విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు, స్వచ్ఛంద సంస్థలు మరియు పోలీసులు పటిష్టమైన ఏర్పాట్లు చేశారు. క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

**రాజకీయ ప్రముఖుల సందర్శన:**స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరికీ వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలుపుతూ, స్వామివారి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.మొత్తంగా, జగద్గిరిగుట్ట క్షేత్రం తిరుమల తిరుపతిని తలపిస్తూ భక్తి పారవశ్యంలో మునిగిపోయింది.

## వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు.

**కూకట్ పల్లి,డిసెంబర్30(వార్తాప్రభ):**కుకట్ పల్లి వివేకానంద నగర్ కాలనీలో వెంకటేశ్వర స్వామి ఆలయం ముక్కోటి ఏకాదశి సందర్భంగా విశేష అలంకరణలో భక్తులకు దర్శన మిచ్చారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రాఘవ చార్యులు మాట్లాడుతూ ఉదయం 3 గంటల నుంచి ప్రత్యేక పాలాభిషేకము, ప్రత్యేక అలంకరణ వెంకటేశ్వర స్వామికి చేశామని పూజారి తెలిపారు, ఉత్తర ద్వారం నుంచి భక్తులు దర్శించుకున్నారని ముఖ్యంగా వెంకటేశ్వర స్వామి దేవాలయంలో దర్శనానికి భక్తులు క్యూ లైన్ లో వచ్చి దర్శనం చేసుకున్నారని ఆలయ అర్చకులు రాఘవచార్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో రామకృష్ణ చార్యులు, రాఘవాచార్యులు , మనోజ్ కుమార్,చేగురి మహేందర్,భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అమ్మవారి కరుణ కటాక్షాలు అందరిపై ఉండాలి

**- మెదక్ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి**

**దుబ్బాక, డిసెంబర్ 30 (వార్తాప్రభ):** పెద్దగుండవెల్లి రేణుక ఎల్లమ్మ వారి కరుణా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని మెదక్ ఎమ్మెల్సీ యాదవరెడ్డి అన్నారు.ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని సిద్ధిపేట జిల్లా దుబ్బాక మండలం పెద్దగుండవెల్లి గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ రేణుక ఎల్లమ్మ వారిని మంగళవారం మెదక్ ఎమ్మెల్సీ యాదవరెడ్డి ప్రత్యేక పూజలు చేసుకుని దర్శించుకున్నారు.అమ్మవారి దర్శనానికి వచ్చిన యాదవరెడ్డికి ఆలయ కమిటీ చైర్మన్ ఏల్పుల మహేష్, కార్యదర్శి యాదగిరి ఒగ్గు కళాకారులతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వారు మీడియతో మాట్లాడుతూ 75 ఏళ్ళ చరిత్ర ఉన్న ఈ ఆలయాన్ని దర్శించుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు.కోరిన కోర్కెలు తీర్చే ఈ అమ్మవారిని భక్తులు అత్యంత భక్తి శ్రద్దలతో పూజలు చేసి మొక్కులు చెల్లించుకుంటే అంత శుభం జరుగుతుందని ఇక్కడి భక్తుల నమ్మకమని పేర్కొన్నారు.ఇతర జిల్లాల నుంచి ఈ అమ్మవారిని దర్శించుకోడానికి భక్తులు మంగళవారం, ఆదివారం రోజుల్లో ఎక్కువగా వస్తుంటారని తెలిపారు. రానున్న రోజుల్లో ఆలయాభివృద్ధికి తనవంతు సహాయ, సహకారాలు అందిస్తామన్నారు.మాజీ సీఎం , తెలంగాణ రాష్ట్ర సాధకుడు కెసిఆర్ తన బాల్య దశలో ఈ పవిత పుణ్య క్షేత్రాన్ని దర్శించుకున్నారని గుర్తు చేశారు.అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ ఏల్పుల మహేష్, కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు.

# వార్తా ప్రభ హైదరాబాద్

## రేణుక చౌదరి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న బొట్టు వెంకటేశ్వర్లు

### ఇండిపెండెంట్ గా వార్డు మెంబర్ గా గెలిచిన ప్రజల్లో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న వెంకటేశ్వర్లు



**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** లక్ష్మీదేవి పల్లి లక్ష్మీదేవిపల్లి మండలం అనిశెట్టిపల్లి పంచాయతీ కి సంబంధించి నూతనంగా గెలిచిన సర్పంచ్ ఉపసర్పంచ్ వార్డు మెంబర్ల జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న మరియు జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు ఆధ్వర్యంలో మాజీ కేంద్రమంత్రి రాజ్యసభసభ్యురాలు రేణుక చౌదరి నీ మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అనిశెట్టిపల్లి గ్రామ పంచాయతీ నుండి వార్డు నంబర్ గా ఇండిపెండెంట్ గా పోటీ చేసి గెలుపొందిన నాయకుడు మన బొట్టు వెంకటేశ్వర్లు మంగళవారం రేణుక చౌదరి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు అనంతరం వార్డు మెంబర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రేణుక చౌదరి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉంది నన్ను గెలిపించిన నా వార్డు సభ్యులకు రుణపడి ఉంటానాని వారి ప్రతి కష్టంలో తోడు ఉంటానాని వార్డు సమస్యలు పరిష్కరిస్తానాని వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని వెంకటేశ్వర్లు తెలిపారు

## ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**శేరిలింగంపల్లి,డిసెంబర్30 (వార్తాప్రభ):**వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని,శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి గ్రామం గల శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి.ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులతో గచ్చిబౌలి డివిజన్ ప్రజలందరూ సుఖసంతోషాలతో.. ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు.గచ్చిబౌలి డివిజన్ లో ఆలయాల అభివృద్ధికి తన వంతు కృషి ఎల్లప్పుడూ చేస్తానని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుమన్,రంగస్వామి,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామీణ క్రీడా ప్రతిభను ప్రోత్సహించడమే లక్ష్యంగా రెండో విడత సీఎం కప్ - 2025

### తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి



**హైదరాబాద్ డిసెంబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గ్రామీణ క్రీడా ప్రతిభను వెలికితీయడం, క్రీడాకారులకు ప్రోత్సాహం ఇవ్వడం లక్ష్యంగా రెండో విడత సీఎం కప్%-%2025 పోటీలను నిర్వహించనున్నట్లు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా యువజన క్రీడాభివృద్ధి అధికారులతో ఈరోజు నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు.జనవరి 8, 9, 10, 11 తేదీల్లో జిల్లా కేంద్రాల్లో ఆయా జిల్లాల వెసులుబాటును బట్టి టార్చ్ రిలే (క్రీడాజ్యోతి) కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.జనవరి 17 నుంచి గ్రామస్థాయి పోటీలు ప్రారంభమవుతాయని, గ్రామ, మండల, జిల్లా స్థాయిలతో పాటు మొట్టమొదటిసారిగా అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో కూడా ఈసారి పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మొత్తం 44 క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.ఈసారి సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలు కేవలం హైదరాబాద్ నగరానికే పరిమితం కాకుండా ఉమ్మడి జిల్లా కేంద్రాలతో పాటు మరికొన్ని జిల్లాలకు విస్తరించి నిర్వహించనున్నట్లు శివసేన రెడ్డి స్పష్టం చేశారు.తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సోని బాలాదేవి మాట్లాడుతూ,క్రీడాకారుల సమాచారాన్ని ఆన్‌లైన్ ద్వారా సేకరించాలని, కలెక్టర్ల ఆధ్వర్యంలో వివిధ జిల్లా శాఖల అధికారుల సమన్వయంతో కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.పీఈటీలు, ఫిజికల్ డైరెక్టర్లు, వివిధ క్రీడా సంఘాలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో సీఎం కప్ పోటీలు విజయవంతం చేయాలని ఆమె తెలిపారు.ఈ సమావేశంలో డిప్యూటీ డైరెక్టర్లు చంద్రారెడ్డి, రవీందర్, డాక్టర్ రవితేజ, ఎస్.ఎం. భాష, అనిత, సుజాత, పద్మావతి, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## జగన్ బర్త్ డే కి వేయి కోట్లు ఖర్చు అయిందా ?

వైఎస్ జగన్ బర్త్ డే ఈసారి అంటే 2025లో జరిగినంత ధూం ధాం గా గతంలో ఎన్నడూ జరగలేదు అన్నది అంతా అంటున్న మాట. ఇంకా చెప్పలీ అంటే జగన్ ముఖ్యమంత్రిగా తిరుగులేని అధికారంతో బంపర్ మెజారిటీతో అయిదేళ్ల పాటు ఉన్నారు. ఇక పంచాయతీ వార్డు మెంబర్ నుంచి పార్లమెంట్ మెంబర్ దాకా కూడా వైసీపీకి చెందిన వారే అంతటా ఉన్న నేపథ్యం ఆనాడు ఉంది. పూర్తిగా ఏకపక్షంగా ఏపీ రాజకీయం సాగిన రోజులలో సైతం ఇంతలా జగన్ బర్త్ డే వేడుకలు అయితే నిర్వహించినది లేదు. కానీ జగన్ నాయకత్వంలో వైసీపీ ఓటమి పాలు అయి 18 నెలలు మాత్రమే అయింది. ఇంకా ఆ చేదు అనుభవం కళ్ళ ముందే ఉంది. ఇంతలో ఎంత మార్పు అన్నట్లుగా ఈసారి జగన్ బర్త్ డేని అంగరంగ వైభవంగా ప్రతీ గల్లీలోనూ నిర్వహించారు పల్లె నుంచి పట్నం దాకా సంబరాలు చేశారు ఇక జగన్ సీఎం అయిపోయినట్లే అన్నట్లుగా అంత రేంజిలో పుట్టిన రోజు వేడుకలు ఏపీ నలుమూలలా నిర్వహించారు. ఓటమి తరువాత జగన్ రెండవ పుట్టిన రోజే ఇంత టాప్ లెవెల్ లో నిర్వహించడం ఒక ఆశ్చర్యకరమైన విషయం అయితే దీని వెనక ఏకంగా వేయి కోట్ల రూపాయల దాకా ఖర్చు జరిగింది అన్న ప్రచారం చూస్తే వామ్మో ఇదేమిటి నిజమేనా అన్నది మరో చర్చగా తెర ముందుకు వస్తోంది. జగన్ బర్త్ డే వేళ టీవీలకు ఇతర మీడియా సంస్థలకు ఇచ్చిన యాడ్స్ అయితే కుమ్మేశాయని అంటున్నారు. ఫస్ట్ పేజీ యాడ్స్ కలర్ ఫుల్ యాడ్స్ ప్రింట్ మీడియాకు ఇస్తే టీవీ యాడ్స్ వేరే లెవెల్ అన్నట్లుగా సాగాయి. ఈ యాడ్స్ కే ఏకంగా నూట యాభై కోట్ల రూపాయలు ఖర్చు అయి ఉంటాయని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇక అన్న దానాలు మహా దానాలు ప్రతీ ఇంటికీ వెళ్ళి వృద్ధులకు కానుకలు ఇవ్వడం వారిని సమాదరించడం ఊరి నిండా ఫ్లెక్సీలు కట్టడం హోర్డింగులు పెట్టి హడావుడి చేయడం మాంసం చికెన్ లతో భోజనాలు విందు వినోదాలు ఇలా ఒకటేమిటి అన్న పుట్టిన రోజు అంటూ చేసిన భారీ సందడి ఖర్చు అయితే ఏకంగా వేయి కోట్ల దాకా ఉండొచ్చు అన్నది పుకారుగా షికారు చేస్తున్న మాటగా ఉంది. హైకమాండ్ ఆదేశాలతోనే : జగన్ బర్త్ డే వేడుకలు ఈసారి దద్దరిల్లి పోవాలి అని హైకమాండ్ నుంచి వచ్చిన ఆదేశాల మేరకే ఇదంతా చేశారు అని అంటున్నారు. పేపర్ యాడ్స్ ని ఈసారి పోటాపోటీగా నేతలు అంతా ఇవ్వడం జరిగింది అంటే దాని వెనక పెద్దల ఆదేశాలు ఉన్నాయని అంటున్నారు అలాగే కేవలం బర్త్ డే కేక్ కటింగులకే అయిన ఖర్చు తక్కువలో తక్కువ యాభై కోట్ల దాకా అయి ఉండొచ్చు అని గాసిప్ లాంటి మరో ప్రచారం సాగుతోంది. స్టేట్ మొత్తం పార్టీ శ్రేణులు నిర్వహించిన కార్యక్రమాలు చికెన్ మటన్ తో కూడిన భోజనాలకు పెట్టిన మహా ఖర్చు చూస్తే మరో మూడు వందల కోట్ల దాకా ఉండొచ్చు అని పుకార్లు షికారు చేస్తున్నాయి. ఇక జగన్ బర్త్ డే అంటూ నిర్వహించిన కార్యక్రమాలకు కూడా బాగానే ఖర్చు అయింది అని చెబుతున్నారుట. రాజకీయ, సినీ, క్రీడా ప్రముఖుల సందర్శనం నెవర్ బిఫోర్ నెవర్ ఆఫ్టర్ : ఇలా చూస్తే లెక్క తీస్తే ఏకంగా ఒక ఏడు వందల నుంచి వేయి కోట్ల మధ్య భారీ ఖర్చుతోనే అధినేత బర్త్ డే వేడుకలను ఘనంగా గొప్పగా నెవర్ బిఫోర్ నెవర్ ఆఫ్టర్ అన్నట్లుగా నిర్వహినారు అని అంటున్నారు. మరి ఈ గాసిప్ తరహా ప్రచారం అయితే ఇపుడు ఎక్కడ చూసినా ఆకట్టుకుంటోంది. ఈ లెవెల్ లో కూడా బర్త్ డేలు చేసుకుంటారా వందల కోట్లు ఖర్చు పెట్టి మరీ అట్టహాసాలు చేసుకుంటారా అన్నది కూడా అంతా ఆలోచిస్తున్న విషయం. తీరా చూస్తే ఇపుడు ఎన్నికలు అయితే ఎక్కడాలేవు, అయినా సరే ఈ రేంజిలో పాన్ ఇండియా లెవెల్ బొమ్మ అన్నట్లుగా భారీ ఎత్తున బడ్జెట్ తో జగన్ బర్త్ డే ని నిర్వహించడం వెనక కథ ఏంటి వ్యూహం ఏమిటి అన్నదే రాజకీయ వర్గాల పెద్దలలో సాగుతున్న బడా చర్చగా ఉందిట. సో ఏది ఏమైనా వైసీపీ జగన్ అన్నది జనంలో నానాలి, చర్చ జరగాలి, అధికారం ఉన్నా లేకపోయినా టాపిక్ డైవర్ట్ కాకూడదు, ఇది కూడా వైసీపీ వ్యూహమేమో. ఏమో రాజకీయాల్లో సవాలక్ష స్ట్రాటజీలు ఎందుకైనా దేనికైనా కానీయ్ బర్త్ డేకి కోట్ల ఖర్చు అంటే బాపురే అనిపించక మానదు కదా.

## ముదినేపల్లిలో బిసి,ఓబిసి ఉద్యోగుల మహాసభ కరపత్ర ఆవిష్కరణ.

**విజయవంతానికి జిల్లా నాయకుల పిలుపు.**



**ముదినేపల్లి డిసెంబర్ 30 (వార్తా ప్రభ)** జనవరి 4న విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించనున్న బీసీ అండ్ ఓబీసీ ఉద్యోగుల మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ, జిల్లా నాయకులు స్థానిక ముదినేపల్లి ఎండిఓ కార్యాలయం వద్ద మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మాట్లాడుతూ, జిల్లాలోని బీసీ అండ్ ఓబీసీ ఉద్యోగులందరూ పెద్ద ఎత్తున హాజరై ఈ మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఉద్యోగుల హక్కులు, సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై ఈ సభలో కీలక నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కె. నరేష్ కుమార్, శౌంరి రామోజీ, అనగాని మల్లేశ్వరరావు, వల్లూరు సత్యనారాయణ, పుట్టి గణేష్ బాబు, కంపాటి శ్రీనివాసరావు, మల్లంపల్లి సుబ్బారావు, రెడ్డి శ్రీహరి, సిహెచ్. చక్రధర్, తమ్మిరెడ్డి దుర్గాప్రసాద్, మోతుర్కి నాగరాజ్ కుమార్, కరేటి నాగరాజు, మారగాని వరప్రసాద్, గుండు అప్పారావు, కలిదిండి ఉదయ్ కిషోర్ కుమార్, కనుమూరి ఆంజనేయ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటి దేవతలు ఒకటైనారు



**విస్సన్నపేట డిసెంబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక మండలంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం కొరకు వైష్ణవ దేవాలయాలలో భక్తులు పోటెత్తారు. నరసాపురం శ్రీ సూర్య లక్ష్మీనారాయణ దేవాలయం విస్సన్నపేట శ్రీ శంకు చక్ర సహిత దాసాంజనేయ స్వామి వారి ఆలయం బస్టాండ్ సెంటర్ శ్రీ కోదండ రామాంజనేయ స్వామి వారి ఆలయం, మండలంలోని పలు గ్రామాలలో భక్తులు తెల్లవారుజాము నుండి వైకుంఠ వాసుని ఉత్తర ద్వారం ద్వారా దర్శనం చేసుకున్నారు.

# వంగవీటి మోహనరంగాకు నివాళులర్పించిన చందు జనార్ధన్



**విజయవాడ పశ్చిమ, డిసెంబర్ 30: (వార్తా ప్రభ ప్రతినిధి)** దివంగత శాసనసభ్యులు స్వర్గీయ వంగవీటి మోహన రంగా ఏ ఒక్క కులానికో పరిమితమైన శక్తి కాదని, ఆయన అందరివాడని కాపు జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు చందు జనార్ధన్ నివాళులర్పించారు. మంగళవారం వన్ టౌన్ లోని శంకర్ కేర్ సెంటర్ వద్ద ఉన్న రాధా రంగా మిత్రమండలి నాయకులు వడ్లాని మాధవరావు కార్యాలయానికి ఆయన ఆహ్వానం మేరకు విచ్చేసిన చందు జనార్ధన్ రంగా చౌక్ లోని వంగవీటి రంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చందు జనార్ధన్ మాట్లాడుతూ స్వర్గీయ వంగవీటి రంగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా ప్రజల హృదయాల్లో నిలిచిపోయిన మహా వ్యక్తిని అన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ స్వర్గీయ రంగా పేరు చిరస్థాయిగా నిలిచి ఉందని ఆయన అన్నారు. రాధా రంగా మిత్రమండలి నాయకులు వడ్లాని మాధవరావు మాట్లాడుతూ స్వర్గీయ వంగవీటి మోహనరంగా మహోన్నత వ్యక్తి అని, ఆయన ఆశయాల సాధనకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వర్గీయ రంగాతో తనకున్న అనుబంధాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో కాపు నాయకులు ముద్దాని లీలా ప్రసాద్, పల్లంటి దుర్గారావు, రంగా విగ్రహ కమిటీ సభ్యులు కుప్పా విజయభాస్కర్ శర్మ,మజ్జి మురళి, సీనియర్ పాత్రికేయులు ఎం.వి. సుబ్బారావు, అడపా ప్రతాప్ చంద్, ఆటో యూనియన్ నాయకులు బంక ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థులకు అండగా శ్రీ చల్లం రాజు వెంకట శేషయ్య ధర్మ సత్రం



**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీ చల్లం రాజు వెంకట శేషయ్య ధర్మ సత్రం ఆధ్వర్యంలో విజయవాడ నగరంలో గల గుర్తింపు కలిగిన పాఠశాలలో మరియు కళాశాలలో చదువుకునే అర్హులైన నిరుపేద విద్యార్థులకు శ్రీ చల్లమరాజు వెంకట శేషయ్య ధర్మ సత్రం వారి నియమ నిబంధనలకు అనుసంధానంగా సత్రం పూర్వీకులు ఆదేశాల మేరకు సుమారుగా 120 మంది అర్హులైన విద్యార్థులకు 5,60,000 వేల రూపాయలను స్కాలర్షిప్స్ నేరుగా వారి బ్యాంకు ఖాతాకు జమ చేయబడినట్లు సత్రం చైర్మన్ ముదిగొండ శివ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ ముదిగొండ శివ మాట్లాడుతూ ఎంతో పురాతనమైన ప్రతిష్టాత్మకమైన వైభవం కలిగిన ట్రస్ట్ గా శ్రీ చల్లమరాజు వెంకట శేషయ్య ధర్మ సత్రం నేటికీ నడపడంలో ట్రస్ట్ ధర్మకర్తల మండల సభ్యులు మరియు ట్రస్టు కార్య నిర్వహణ సిబ్బంది దృఢ నిశ్చయంతో పనిచేస్తున్నారని ఈ చల్లంరాజు వెంకట శేషయ్య ధర్మ సత్రం ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి ఈ ట్రస్టు అభివృద్ధికి ఎన్టీఆర్ జిల్లా పార్లమెంటు సభ్యులు శ్రీ కేశినేని శివనాథ్ చిన్ని పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే సృజనా చౌదరి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించడంలో వారికి సహకరిస్తున్నారని చైర్మన్ ముదిగొండ శివ తెలిపారు. ట్రస్టు కార్య నిర్వహణ అధికారి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ట్రస్ట్ పూర్వీకుల ఆదేశానుసారం ట్రస్ట్ ద్వారా అనేక కార్యకలాపాలు దానధర్మాలు అభివృద్ధి కార్యక్రమాలు జరుపబడుతున్నాయని దేవాలయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులు మేరకు అనేక సేవా కార్యక్రమాలు వారు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో పాల్గొని సహకరిస్తున్న ధర్మకర్తల మండల సభ్యులు రామి రెడ్డి, లక్ష్మణరావు, నాగబాబు, ఆనంద్, సూర్య దుర్గ, మల్లేశ్వరి, కమల, అనంతలక్ష్మి, నిషిత కు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పీపీపీ విధానం బేష్...కేంద్రం లేఖ..

**● వైసిపి విష ప్రచారానికి చెక్.... ● పీపీపీ విధానం పేదలకు మంచి అవకాశం..● టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్....**



**అమరావతి డిసెంబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కేంద్ర ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య రంగంలో కీలక మలుపనే చెప్పాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ తెలిపారు. అమరావతిలో ఆయన మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఆరోగ్య రంగంలో పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్య (పీపీపీ) విధానానికి కేంద్రం స్పష్టమైన మద్దతు ప్రకటించిందని, కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా రాష్ట్ర ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ కు అధికారికంగా లేఖ రాసి మద్దతును ధృవీకరించారని ఆయన తెలిపారు పీపీపీ విధానం ప్రైవేటీకరణ కాదని ప్రభుత్వ పర్యవేక్షణలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యమని కేంద్రం స్పష్టం చేసిందని. ఈ లేఖ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీపీపీ విధానాన్ని పూర్తిగా సమర్థిస్తూ, అవసరమైన ఆర్థిక హామీలను కూడా ఇచ్చి కేంద్రం మరోసారి తన మద్దతును బలంగా చాటుకుందని. ఇది నిజంగా గమనార్హమైన అంశమని ఆయన తెలిపారు పీపీపీ ఆరోగ్య ప్రాజెక్టులకు మూలధన వ్యయంలో 30-40 శాతం వరకు కేంద్ర గ్రాంట్ ఇవ్వడానికి అంగీకరించిందని. నిర్మాణంతో పాటు నిర్వహణ వ్యయాల్లో కూడా 25 శాతం వరకు కేంద్రం భరిస్తుందని లేఖలో వెల్లడించారని ఆయన తెలిపారు. వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (వీజీఎఫ్) పథకం కింద ఇప్పటికే రూ.2 వేల కోట్ల విలువైన ఆరోగ్య ప్రాజెక్టులకు కేంద్ర ఆమోదం తెలిపిందన్నారు. వీజీఎఫ్ విధానం వల్ల గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల్లో కూడా ఆరోగ్య ప్రాజెక్టులు సాఫీగా అమలవుతున్నాయని ఆయన తెలిపారు జిల్లా స్థాయిలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులోకి రావడంతో ప్రజలు ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని. ఏపీలో కొత్త మెడికల్ కాలేజీలు, అనుబంధ టీచింగ్ ఆసుపత్రుల ఏర్పాటుకు ఉన్న ఆర్థిక అడ్డంకులు తొలగే దిశలో అడుగులు పడ్డాయని ఆయన తెలిపారు ఆరోగ్య రంగంలో పీపీపీ ప్రాజెక్టుల రూపకల్పన, అమలు, పర్యవేక్షణ కోసం కేంద్రం ప్రత్యేక పీపీపీ సెల్ ఏర్పాటు చేసుకోవాలని లేఖలో సూచించారని ఆయన తెలిపారు గుజరాత్, కర్ణాటక, తమిళనాడు, మధ్యప్రదేశ్, రాజస్థాన్ వంటి పలు రాష్ట్రాల్లో ఈ మోడల్ ఇప్పటికే విజయవంతంగా కొనసాగుతుందని ఆయన తెలిపారు పీపీపీ అంటే ప్రైవేటీకరణ అన్న వైసిపి ఆరోపణలకు కేంద్రం ఇచ్చిన లేఖ బలమైన సమాధానంగా నిలిచిందని ఆయన అన్నారు కేంద్ర రాష్ట్ర సమన్వయంతో ముందుకు వెళుతున్న ఓటమి ప్రభుత్వం విధానం ఆంధ్రప్రదేశ్ లోని ఆరోగ్య సంఘానికి కొత్త దిశగా సూచిస్తుందని ఆయన తెలిపారు కేంద్రం అందిస్తున్న ఆర్థిక మద్దతు తో రాష్ట్ర ఖజానాపై భారం తగ్గి ఆరోగ్య మౌలిక సదుపాయాల విస్తరణకు వేగం వచ్చిందని ఆయన తెలిపారు పీపీపీ మోడల్ ద్వారా ఆధునిక వైద్య సాంకేతికతతో పాటు మెరుగైన మేనేజ్ మెంట్ ప్రజలకు చేరువవడంతో నిజంగా శుభపరిణామన్నారు గత వైసిపి పాలనలో ఆరోగ్య రంగంలో కనిపించని ఆర్థిక పరిపాలనా లోపాలకు భిన్నంగా కూటమి ప్రభుత్వం ప్రయోగిక విధానాలతో ముందుకు సాగుతుందని ఆయన తెలిపారు కేంద్రం నుంచి వచ్చిన ఈ లేఖ కేవలం పరిపాలనా నిర్ణయానికే పరిమితం కాకుండా, దేశవ్యాప్తంగా పీపీపీ విధానం పై నమ్మకాన్ని మరింత పెంచిందన్నారు ఇది ఆంధ్రప్రదేశ్ ప్రజలకు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు మంచి అవకాశం ముఖ్యమంత్రి చంద్రబాబు కూటమి ప్రభుత్వం కల్పించిందని పాతర్లరమేష్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం...నాలుగవ రోజు సేవా కార్యక్రమాలు విజయవంతం



**నూజివీడు డిసెంబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి):** రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ నూజివీడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం నాలుగవ రోజు కార్యక్రమాలు బోర్వంచ, రావిచర్ల గ్రామాల్లో అత్యంత ఉత్సాహభరితంగా, సమాజానికి ఉపయోగకరంగా విజయవంతంగా కొనసాగాయి. ఈ సేవా కార్యక్రమాలు గ్రామీణాభివృద్ధి, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ మరియు ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా సాగాయి. బోర్వంచ గ్రామంలో ఉదయం 10 గంటలకు ఎన్ఎస్ఎస్ యూనిట్%-%1 ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ ఆఫీసర్ పీవీ లక్ష్మణరావు, ప్రోగ్రాం ఆఫీసర్ బి. లక్ష్మణరావు హాజరై వాలంటీర్లను ఉత్సాహపరిచారు. ఎన్ఎస్ఎస్ సాంగ్‌తో కార్యక్రమాలు ప్రారంభమై, అనంతరం వాలంటీర్లు రెండు బృందాలుగా విడిపోయి సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఒక బృందం గ్రామ రహదారి ఇరువైపులా పేరుకుపోయిన చెత్తను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా మార్చగా, మరో బృందం ప్రాథమిక ఉర్దూ పాఠశాలకు రంగులు వేసి విద్యార్థులకు ఆనందకరమైన వాతావరణాన్ని కల్పించింది. వాలంటీర్ల సమిష్టి శ్రమతో ఈ కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయి. అదే సమయంలో రావిచర్ల గ్రామంలో ఎన్ఎస్ఎస్ యూనిట్-3 నాలుగవ రోజు సేవా కార్యక్రమాలు ప్రజల్లో విస్తృత అవగాహన కలిగించే విధంగా కొనసాగాయి. ఉదయం నుంచే వాలంటీర్లు ప్రోగ్రాం కోఆర్డినేటర్‌తో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై ప్రజలను చైతన్యపరచే ఉద్దేశంతో గట్టినినాదాలు చేస్తూ గ్రామ వీధుల్లో ముందుకు సాగారు. ప్లాస్టిక్ నియంత్రణ అవసరాన్ని తెలియజేస్తూ వినిపించిన నినాదాలతో గ్రామం నలుదిక్కులా మార్మోగింది. ఈ కార్యక్రమానికి రావిచర్ల గ్రామ పంచాయితీ సంపూర్ణ సహకారం అందించింది. పంచాయితీ సిబ్బంది చెత్త సేకరణ బండితో కలిసి ర్యాలీలో పాల్గొని ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణలో వాలంటీర్లకు తోడ్పడ్డారు. వాలంటీర్లు ఇళ్ల నుంచి ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి, వాటిని సరైన విధంగా నిర్వర్తించాల్సిన అవసరంపై గ్రామస్తులకు వివరించారు. భోజన విరామం అనంతరం రహదారి శుభ్రత కార్యక్రమాన్ని చేపట్టి, రోడ్ల పక్కన పేరుకుపోయిన చెత్తను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా మార్చారు. ఈ రెండు గ్రామాల్లో నిర్వహించిన సేవా కార్యక్రమాలను వీక్షించిన ఐఐఐటి నూజివీడు డైరెక్టర్ డా. అమరేంద్ర కుమార్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవాభావాన్ని, అంకితభావాన్ని ప్రశంసించారు. సమాజ హితమే లక్ష్యంగా సాగుతున్న ఈ కార్యక్రమాలు విద్యార్థుల్లో బాధ్యతాయుత పౌరస్ఫూర్తిని పెంపొందిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ విధంగా బోర్వంచ మరియు రావిచర్ల గ్రామాల్లో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం నాలుగవ రోజు కార్యక్రమాలు సేవ, అవగాహన, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలతో విజయవంతంగా ముగిశాయి. గ్రామ అభివృద్ధిలో విద్యార్థుల పాత్ర ఎంత ముఖ్యమో ఈ కార్యక్రమాలు మరోసారి స్పష్టంగా నిరూపించాయి.

## వీధి కుక్కలకు ఏర్పాటు చేసిన ఆహార ప్రదేశము నిర్వహణకు జంతు ప్రేమికుల సహకారం అవసరం






**విజయవాడ పశ్చిమ డిసెంబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వీధి కుక్కలకు ఏర్పాటు చేసిన ఆహార ప్రదేశము నిర్వహణకు జంతు ప్రేమికుల సహకారం అవసరమని విజయవాడ నగరపాలక సంస్థ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు అన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు ప్రధాన కార్యాలయంలో నూతన భవనం లోని సమావేశపు హాలులో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, జంతు ప్రేమికులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గౌరవ సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ఏర్పాటుచేసిన వీధి కుక్కలకు ఆహారం పెట్టు ప్రదేశమునకు జంతు ప్రేమికుల సహకారం ఎంతో అవసరమని తెలియజేశారు. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ప్రతి సచివాలయానికి ఒక ప్రదేశాన్ని వీధి కుక్కలకు ఆహారం పెట్టు ప్రదేశముగా గుర్తించి, ఏర్పాటు చేశారని. ఈ 286 డాగ్ ఫీడింగ్ జోన్లకు జంతు ప్రేమికులను మాపింగ్ చేస్తున్నామని. తద్వారా ప్రతి ఫీడింగ్ జోన్ కు జంతు ప్రేమికులు బాధ్యత వహించి ఈ ఫీడింగ్ జోన్లు నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో వీధి కుక్కలకు ఆహారం పెట్టు ప్రదేశములలో ఏవైనా మార్పులు కావాలన్నా వారి సూచనలు ఖచ్చితంగా పరిగణంలోకి తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాల నాయక్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి. సోమశేఖర్ రెడ్డి, జంతు ప్రేమికులు పాల్గొన్నారు.

## శ్రీగౌతమ్ విద్యాసంస్థల 2026 క్యాలండర్ను ఆవిష్కరించిన ఎంపీ కేశినేని





**విజయవాడ పశ్చిమ, డిసెంబర్ 30, (వార్తా ప్రభ ప్రతినిధి) :** శ్రీగౌతమ్ విద్యాసంస్థల 2026 నూతన క్యాలండర్ను విజయవాడఎంపీ కేశినేని శివనాథ్ ఆవిష్కరించారు. మంగళవారం చిట్టినగర్ లోని శ్రీమహాలక్ష్మి అమ్మవారి ఆలయ కల్యాణమండపంలోజరిగిన కార్యక్రమంలో ఈ క్యాలెండర్ను ఎంపీ ఆవిష్కరించారు. విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దుతున్న శ్రీగౌతమ్విద్యాసంస్థల అధినేత నల్లాని సూర్యారావును ఆయన అభినందించారు. ఈసందర్భంగా విద్యాసంస్థల డైరక్టర్ నల్లానిసూర్యారావు మాట్లాడుతు తమ విద్యాసంస్థల క్యాలెండర్ను ఎంపీ కేశినేని శివనాధ్ ఆవిష్కరించడం తమకు ఎంతోసంతోషకరమని అన్నారు. విద్యార్థులను ఉన్నత ప్రమాణాలతో తీర్చిదిద్దేందుకు తాము అహర్నిశం కృషిచేస్తున్నట్లు ఆయనవివరించారు. ఈ కార్యక్రమంలో నూర్ బాష్ కార్పొరేషన్ చైర్మన్ కె. నాగుల్ మీరా, టిడిపి సీనియర్ నాయకురాలు బంకనాగమణి, జనసేన నాయకులు అమ్మిశెట్టి వాసు, కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్, జనసేన నాయకులు అత్తులూరి పెద్దబాబు,అమ్మవారి గుడి కమిటీ కార్యదర్శి మరుపిళ్ళ హనుమంతరావు, కోశాధికారి పిళ్ళా శ్రీనివాసరావు, నగరాల సంఘంనాయకులు బాయన శేఖరబాబు, ఎన్వి. రావు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వెనిగండ్లచే శ్రీ కొండలమ్మ క్యాలెండర్ల ఆవిష్కరణ...



**గుడ్లవల్లేరు :డిసెంబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మండలంలోని వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థాన నూతన సంవత్సర క్యాలెండర్లను దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహన్‌రావు(మోహన్), ఈఓ ఆకుల కొండలరావు ఆధ్వర్యంలో మంగళవారం గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము చేతుల మీదుగా ఆయన నివాసంలో ఆవిష్కరించారు. రాబోయే నూతన సంవత్సరంలో అమ్మవారి దీవెనలు అందరికీ ఉండాలని ఎమ్మెల్యే రాము ఆశించారు. ఎమ్మెల్యే రాముతో పాటు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావును వేద పండితులు ఆశీర్వదించి అమ్మవారి లడ్డూ ప్రసాదాలను అందజేశారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌ల పంపిణీ....



**గుడ్లవల్లేరు:డిసెంబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మండలంలోని కూరాడ మండల పరిషత్ పాఠశాల లోని విద్యార్థినీ, విద్యార్థులకు మంగళవారం స్కూల్ బ్యాగ్‌లు, వాటర్ బాటిల్స్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని దాత ప్రశాంతి చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని గుడ్లవల్లేరు ఆర్సీఎమ్ చర్చి ఫాదర్ మాథ్యూ చేతుల మీదుగా నిర్వహించారు.

# ఏపీ ఎన్జీవోస్ నూతన కార్యవర్గ సభ్యుల ఏకగ్రీవంగా ఎన్నిక.

**మచిలీపట్నం డిసెంబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ కృష్ణా జిల్లా ఎన్నికలు మచిలీపట్నం ఏపీ ఎన్జీవోస్ భవనం లో మంగళవారం నిర్వహించారు. ఈ ఎన్నికలలో జిల్లా అధ్యక్షులు గా అకూరి శ్రీనివాసరావు, కార్యదర్శి గా సీతారామయ్య కోశాధికారి, పి శోభన్ బాబు , మిగిలిన కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఈ ఎన్నికల నిర్వాహకులుగా గుంటూరు జిల్లా ఏపీ ఎన్జీవోస్' అధ్యక్షులు జి. శ్రీనివాసరావు ఎలక్షన్ ఆఫీసర్ గా, అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ గా రమేష్ ఏపీ ఎన్జీవోస్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి, రాష్ట్ర పరశీలకులుగా జానికి, ఏపీ ఎన్జీవోస్' అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎలక్షన్ జరిపించారు. ఈ ఎలక్షన్ లో ఒకో పోస్ట్ కి ఒక నామినేషన్ మాత్రమే దాఖలు చేశారని తెలిపారు. ఈ ఎన్నికలలో జిల్లా కార్యవర్గం ను ఎన్నుకున్నారు అని ఎలక్షన్ అధికారి జి. శ్రీనివాసరావు ప్రకటించారు, సభను ఉదేశించి నూతనంగా ఎన్నుకున్న అధ్యక్షులు అకూరి



శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగులు నా మీద పెట్టుకున్న నమ్మకాన్ని వొమ్ము చేయనని.. ఉద్యోగులకు దగ్గరగా ఉంటూ సంఘ అభిరుద్ధికి కృషి చేస్తానని అన్నారు. నూతనంగా ఎన్నుకోబడిన జిల్లా కార్యదర్శి సీతారామయ్య మాట్లాడుతూ ఎన్జీవో భవనం నిర్మాణంలో నా శక్తి మేర కృషి చేస్తానని సభ్యులకు హామీ ఇచ్చారు, నూతనంగా ఎన్నుకోబడిన కోశాధికారి పి. శోభన్ బాబు, మాట్లాడుతూ ఈ ఎన్నికలను పార్దర్శికంగా ఎలక్షన్ ఆఫీసర్ నిర్వహించారాని చెప్పు అందుకు సహకరించిన అధ్యక్షులు అకూరి శ్రీనివాసరావు కి అన్ని రకాలుగా సహాయ సహాకారాలు అందిస్తున్నామని, ఆయన నాయకత్వాన్ని, ఉద్యగుల సమస్యల పరిష్కారానికి చేసే కృషి లో భాగస్వాములు ఉంటామని తెలిపారు. ఏపీ ఎన్జీవోస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉల్లి కృష్ణ పలువురు జిల్లా నాయకులు, వివిధ తాలూకాల ఏపీ ఎన్జీవో ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం ఎన్నికైన సభ్యులు జిల్లా కలెక్టర్ బాలాజీ ని ఆయన ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు.

## సుబ్రహ్మణ్యేశ్వర సన్నిధిలో అక్షయపాత్ర



**విస్సన్నపేట డిసెంబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక మండల కేంద్రంలో శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రతి మంగళవారం అన్న ప్రసాద వితరణ ఆలయ నిర్వాహకులు పసుపులేటి అంజయ్య నాయుడు జయశ్రీ దంపతులు ఇటీవల ప్రారంభించడం జరిగింది. ప్రతి మంగళవారం 300 మందికి అన్న ప్రసాద వితరణ అందించటం నియమంగా పెట్టుకొని ముందుకు వెళుతున్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులు 650 మందికి పైగా రావడంతో అప్పటికి అప్పుడే వండే పరిస్థితి లేకపోవటంతో యుద్ధ ప్రాతిపదిక చర్యలో భాగంగా బయట హెూటల్స్ నుండి కొనుగోలు చేసి తమ వితరణను ఫోనుకు అందుబాటులో ఉన్న ట్రస్టు సభ్యురాలు పసుపులేటి సౌజన్య నాయుడు అందించినట్టు తెలుస్తోంది. ఈ సంఘటన దగ్గరుండి చూసినవారు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి అక్షయ పాత్ర ఉన్న విధంగా అన్నప్రసాద వితరణ గావించారని సర్వత్ర అనుకుంటున్నారు.

## భక్తి జనాన్ని ఆధ్యాత్మిక చింతనతో అలరించిన "భక్తి సంగీత గీతాలపన"

**ఆకాశవాణి గాయకుడు రాజబాబును అభినందించిన భక్తులు, దేవస్థాన అధికారులు**





పెద్దాపురం, డిసెంబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి) కాకినాడ జిల్లా,పెద్దాపురం మండలం,తొలి తిరుపతి గ్రామం వద్ద వెలసిన శ్రీ శృంగార వల్లభ స్వామి వారి దేవస్థానంలో చైర్మన్ మెయిళ్ళ కృష్ణమూర్తి,ఈ.ఓ వడ్డి శ్రీనివాసరావు ల ఆధ్వర్యంలో అట్టహాసంగా జరిగిన ముక్కోటి ఏకాదశి పర్వదిన వేడుకల్లో భాగంగా,ఆకాశవాణి గాయకులు కరక రాజుబాబు చే నిర్వహించబడిన "భక్తి సంగీత గీతా లాపన" కార్య క్రమం ఆద్యంతం అద్భుతం గా సాగి,భక్త జనాన్ని ఆద్యాత్మిక చిం తనతో అల రించింది.రాగ, తాళ, భావయుక్తంగా ఆలపించిన అన్నమాచార్యుల వారి కీర్తనలతోపాటు శివశంకరి ..,శ్రీతుంబుర నారద..,ఓంకార నాదాను..వంటి సినీ భక్తిరస సంగీత గీతాలను కూడా భక్తుల కోరికపై ఆలపించిన గాయకులు రాజుబాబును దేవస్థాన చైర్మన్ కృష్ణమూర్తి,ఈ.ఓ శ్రీనివాసరావు లు ప్రత్యేకంగా అభినందిస్తూ, స్వామివారి ప్రసాదాన్నిచ్చి, పట్టు కండువాతో సత్కరించారు.

## ఉండాలోయ్!



పలకరించు ప్రేమగా
ఖర్చు ఏమి లేదుగా
బంధాలే బలపడును
ప్రేమ సుధలు కురియును
ఉండొద్దు కఠినంగా
ఎవ్వరికి విరోధంగా
శత్రుత్వం తరిమికొట్టి
ఉండాలోయ్! హాయిగా
ఉపకరించు వ్యక్తిగా
అన్నింటిలో శ్రద్ధగా
ఉండాలోయ్! గొప్పగా
దేవునిపై భక్తిగా
తెలుగంటే మోజుగా
దాని వృద్ధి కోరగా
ఉండాలోయ్! జగతిలో
అగ్ర స్థానం ప్రగతిలో

**-గద్వాల సోమన్న,**
గణితోపాధ్యాయుడు సెల్:9966 414580

## నియమ నిబంధనలకు లోబడి నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలి- జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు

**కృష్ణా జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు.**



**మచిలీపట్నం డిసెంబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కుటుంబ సభ్యుల, బంధుమిత్రుల సమక్షంలో నూతన సంవత్సరానికి ప్రశాంత వాతావరణంలో స్వాగతం పలుకుదాం అని జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు అన్నారు. జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, 2026 వ సంవత్సరంలో ప్రజలందరూ క్షేమంగా, సురక్షితంగా, సుఖసంతోషాలతో ఉండాలని జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఆకాంక్షించారు. ప్రజలందరూ బాధ్యతాయుతంగా బంధుమిత్రులతో ఆనందంగా వేడుకలు జరుపుకోవాలని, ఈ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాలలో నూతన విజయాలు, సంతోషాలు నింపాలని కోరారు.నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా ప్రజలకు కొన్ని సూచనలు చేశారు వీటిని పాటించాలని కోరారు.2026 నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జిల్లాలో శాంతి భద్రతలకు భంగం కలిగించకుండా, నిబంధనలకు లోబడే వేడుకలు జరుపుకోవాలని జిల్లా ఎస్పీ వి .విద్యాసాగర్ నాయుడు సూచించారు. నూతన సంవత్సర వేడుకలలో పాల్గొనేవారు పోలీసు వారి యొక్క నియమ నిబంధనలు పాటిస్తూ కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకోవాలని తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో కేకులు కట్ చేయడం, అశ్లీల నృత్యాలు చేయడం, బహిరంగంగా పార్టీలు నిర్వహించడం, అనుచితమైన లేదా చట్టవిరుద్ధమైన కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో గుమిగూడటం, పెద్ద పెద్ద లౌడ్ స్పీకర్లు/డీజేలు వాడరాదు. హాస్పిటల్స్, వృద్ధాశ్రయాలు వంటి సున్నితమైన ప్రాంతాల్లో అధిక శబ్దంతో ప్రజా శాంతి భంగం చేయకుండా ఉండాలి. అంతేకాకుండా వేడుకల పేరుతో మందు గుండు సామాగ్రిని కాల్చడం ప్రదర్శించడం చేస్తే చర్యలు తప్పవు అని హెచ్చరించారు. ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్ తీసి ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, రేసింగ్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మద్యం మత్తులో డ్రైవింగ్, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం వంటి కార్యకలాపాలు చేస్తే ఉపేక్షించమన్నారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని, ఎవరైనా మైనర్లు డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే వారిపై, వారికి వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రుల పైన, వాహనా యజమానుల పైన కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. నూతన సంవత్సరం సంబరాల సందర్భంలో డ్రంక్ %డ% డ్రైవ్ తనిఖీలు చేపట్టబడతాయని, అధిక మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పట్టుబడిన వ్యక్తులపై కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేస్తామన్నారు. డిసెంబర్ 31వ తేదీ సాయంత్రం నుండి జిల్లా మొత్తంలో పోలీసు పికెట్స్, గస్తీ బృందాలను ఏర్పాటు చేశారు.అన్ని ముఖ్య కూడళ్ళలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, రోడ్డు ప్రమాదాలు లేదా అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు.
**ప్రజల సహకారం** నూతన సంవత్సర వేడుకలను జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించుకోవాలని, వేడుకల పేరుతో నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా ప్రజలందరూ స్థానిక పోలీసులకు సహకరించి, నూతన సంవత్సర వేడుకలను బాధ్యతాయుతంగా, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు.

## భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఉత్తర ద్వార దర్శన

**మచిలీపట్నం డిసెంబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వైకుంఠ ఏకాదశి సందర్భంగా మంగళవారం మచిలీపట్నంలోని వివిధ దేవాలయాలలో ఉత్తర ద్వార దర్శనం ద్వారా వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. బచ్చుపేటలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామివారికి ఉత్తరద్వార దర్శనం ఏర్పాటు చేసి భక్తులకు స్వామివారి దర్శనాన్ని కలగజేశారు. ఆలయ ప్రధాన అర్చకులు ముక్తేవి శశికాంత్ స్వామివారికి పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి కుటుంబ సభ్యులతో జిల్లా కలెక్టర్ డి కె బాలాజీ, పదవ కోర్టు ఏ డీజే బాబు నాయక్ కుటుంబ సభ్యులతో కలిసి దేవుని దర్శనం చేసుకొని పూజల్లో పాల్గొన్నారు. మచిలీపట్నం మెయిన్ రోడ్ ఏం చేస్తున్న భద్రాద్రి రామాలయ దేవస్థానం నందు వైకుంఠ ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామివారి ఉత్తరద్వార దర్శనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు అలంకరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్యనిర్వాన అధికారి వై శిరీష,కే శ్రీనివాసరావు ఇన్స్పెక్టర్, కార్పొరేషన్ మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అర్చకులు గరిమెళ్ళ రామానుజ శ్రీకారచార్యులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మచిలీపట్నం మెయిన్ రోడ్ లోని శ్రీ రంగనాయక స్వామి దేవస్థానం నందు ఈరోజు వైకుంఠ ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామివారిని



ప్రత్యేక అలంకరణలు పూజలు నిర్వహించి భక్తులకు ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేశారు. అనంతరం జరిగిన కోలాట ప్రదర్శనలో భక్తులు కోలాటాన్ని ప్రదర్శించారు.ఈ కార్యక్రమానికి గొర్రెపాటి. గోపీచంద్, మోటమర్రి. వెంకట బాబా ప్రసాద్, లోగిశెట్టి.వెంకటస్వామి మరియు వందలాదిమంది భక్తులు విచ్చేసి స్వామివారి ఉత్తర ద్వార దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమాన్ని కార్య నిర్వహణ అధికారి మాగపాటి సత్యప్రసాద్ బాబు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## పిపిపి విధానంలో అదనంగా 100 వైద్య సీట్లు : ప్రభుత్వ విప్ యార్లగడ్డ

**సూపర్ సిక్స్ పథకాల అమలులో ముందడుగు**
**అన్న క్యాంటీన్ ద్వారా నాలుగు కోట్ల మందికి భోజనం**



**గన్నవరం :డిసెంబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్రవ్యాప్తంగా పిపిపి విధానంలో నిర్మించనున్న 10 మెడికల్ కళాశాలల్లో పేద విద్యార్థులకు అదనంగా 100 సీట్లు లభిస్తాయని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. నూతన సంవత్సరం రాక సందర్భంగా గత 18 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను మంగళవారం యార్లగడ్డ పత్రికా ప్రకటనలో విలేకరులకు తెలియచేసారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ వైద్య కళాశాల నిర్మాణంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న పిపిపి విధానాన్ని కేంద్ర ప్రభుత్వం సైతం సమర్ధించిందని, దేశరాజధాని ఢిల్లీలోనూ పిపిపి పద్ధతిలో వైద్య కళాశాల నిర్మిస్తున్నట్లు చెప్పారు. పిపిపి విధానంలో నిర్మించే వైద్య కళాశాలలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నియంత్రణ ఉంటుందని ఈ విషయంలో ఏ విధమైన అపోహలకు తావులేదని తేల్చి చెప్పారు. ఎన్నికల్లో సూపర్ సిక్స్ హామీలను ఇప్పటికే తమ ప్రభుత్వం నెరవేర్చిందని, మహిళలకు ఆర్థిక భరోసా కల్పించేందుకుగాను రాష్ట్ర వ్యాప్తంగా స్త్రీ శక్తి పథకం కింద 3.25కోట్ల ప్రయాణాల ద్వారా రూ.1,144కోట్లు లబ్ధి చేకూరిందన్నారు. దీపం పథకం ద్వారా ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు చొప్పున ఇప్పటివరకు దాదాపు రెండు కోట్ల సిలిండర్ల పంపిణీ చేశామని తద్వారా రూ. 2,684కోట్లు మహిళలకు ఆదా అయ్యిందన్నారు. 67.27 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం పథకం ద్వారా రూ. 10,090 కోట్లు మంజూరు చేసినట్లు వివరించారు. రైతుల సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ పథకం కింద 46 లక్షల మంది రైతులకు రూ. 6,310 కోట్లు రైతులు ఖాతాలో జమ చేసినట్లు యార్లగడ్డ పేర్కొన్నారు. ఏడాది రికార్డు స్థాయిలో ధాన్యాన్ని సేకరించి 24 గంటల్లో రైతులు ఖాతాలో నగదును జమ చేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీం ద్వారా పొగాకు, మామిడి, కోకో, ఉల్లి పంటలకు 1,100 కోట్లు సాయంగా అందించినట్లు చెప్పారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల ద్వారా వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ఏడాదికి రూ. 33 వేల కోట్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మత్స్యకారులను ఆదుకునేందుకు మత్స్యకార భరోసా పథకం ద్వారా ఏడాదికి రూ.20 వేలు చొప్పున 1.25 లక్షల మందికి రూ. 250 కోట్లు పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే యార్లగడ్డ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 2004 అన్నా క్యాంటీన్ ద్వారా ఇప్పటివరకు నాలుగు కోట్ల భోజనాలు నామమాత్రపు ధరకు అందించినట్లు చెప్పారు. వీటితోపాటు పాస్టర్లు, ఇమామ్ లు, పురోహితులు, లాయర్లు తదితర అన్ని వర్గాల వారికి ఆర్థికంగా చేయూతనందిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల హామీలైన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తూనే రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్నట్లు యార్లగడ్డ వివరించారు. పోలవరం నిర్మాణాన్ని వేగవంతం చేయడంతో పాటు రాజధాని అమరావతి లోనూ నిర్మాణ పనులు ఊపందుకున్న సంగతిని యార్లగడ్డ గుర్తు చేశారు. విశాఖపట్నం ను ఐటీ హబ్ గా తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషితో ఇక్కడ గూగుల్ డేటా సెంటర్ తో పాటు టిసిఎస్, కాగ్నిజెంట్ వంటి పేరొందిన ఐటీ సంస్థలు విశాఖపట్నంలో కార్యకలాపాలు సాగిస్తున్నట్లు వివరించారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా రాష్ట్రంలో పెద్ద ఎత్తున పరిశ్రమలు ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నట్లు తెలిపారు. విద్యా వ్యవస్థను గాడిలో పెట్టేందుకు మంత్రి లోకేష్ చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని ప్రశంసించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రగతిని తల్లిదండ్రులకు వివరించేందుకు తొలిసారిగా పేరెంట్ టీచర్ మీటింగ్ను ప్రవేశపెట్టినట్లు వివరించారు. రాష్ట్రానికి ఐటీ సంస్థలు రావడంలో మంత్రి లోకేష్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. గత ప్రభుత్వ పాలనలో అస్తవ్యస్తంగా మారిన పంచాయతీరాజ్ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ వ్యవస్థను ప్రక్షాళన చేస్తున్నట్లు వెంకట్రావ్ పేర్కొన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థలో పూర్తిపారదర్శక సేవలందించేందుకు ఉప ముఖ్యమంత్రి తీసుకున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నట్లు యార్లగడ్డ తెలిపారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా ఉండాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావు పిలుపునిచ్చారు.

## చిత్తలూరు పాడేరు లో పొలం పిలుస్తుంది

**ఎకరాకి 168 రూపాయలు పంట ఇన్సూరెన్స్ చేసుకోవాలి**



**చేజర్ల డిసెంబర్ 30 (వార్తాప్రభ)** మండలంలోని చిత్తలూరు మరియు పాడేరు రైతు సేవా కేంద్రం నందు మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో చేజర్ల మండల వ్యవసాయ అధికారి హిమబిందు మాట్లాడుతూ రైతులందరూ వరి నారుమడిలో జింకు లోపం ఉన్నట్లయితే చిలెట్ జింకు 12 శాతం స్ప్రేయార్ చేసుకోవాలని తెలిపారు.అదేవిధంగా రైతులు అందరూ ఏపిఎఫ్ఆర్ పోర్టల్ రిజిస్టర్ కానీ వాళ్ళ పేర్లు రైతు సేవా కేంద్రం వారిగా వచ్చి ఉన్నాయని తెలిపారు.పేర్లు వచ్చినవారు వెంటనే ఆ రైతు సేవ కేంద్రంలో ఏపిఎఫ్ఆర్ పోర్టల్ నందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అలానే ప్రతి రైతు వరిపంటకి ఒక ఎకరానికి 168 రూపాయలు ఇన్సూరెన్స్ చేసుకోవాలని తెలియజేశారు.ఈకార్యక్రమంలో వివిఎలు మరియు రైతులు పాల్గొన్నారు.

## చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు ఉత్తర ద్వార దర్శనం

***శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న చేజర్ల టిడిపి నాయకులు***





**చేజర్ల డిసెంబర్ 30 (వార్తాప్రభ)** ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ రావి పెంచల రెడ్డి మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ రావి లక్ష్మీ నరసారెడ్డి ఆధ్వర్యంలో చేజర్ల గ్రామంలోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి వారి దేవస్థానం నందు ఉదయం 5 గంటలకు ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో చేజర్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ సిరాజుద్దీన్ చేజర్ల మండల బీజేపీ అధ్యక్షులు గుండాల విజయభాస్కర్ రెడ్డి బూదల్ల పెంచలరెడ్డి దొడ్డంరెడ్డి హజరత్ రెడ్డి తూమాటి పాపిరెడ్డి రావి కృష్ణారెడ్డి తూమాటి వీరారాఘవరెడ్డి దొడ్డంరెడ్డి హజరత్ రెడ్డి పెద్దిరెడ్డి కృష్ణారెడ్డి గడ్డం వెంకటరమణ రెడ్డి గడ్డం ఆది పెంచలనరసరెడ్డి నెల్లూరు సుబ్బారెడ్డి కముజుల దొరస్వామి రెడ్డి చల్లా సుధాకర్ రెడ్డి నెల్లూరు వెంకటేశ్వర్లు అరవ దామోదర్ రెడ్డి వరికూటి ప్రేమ్ చంద్ ఆత్మకూరు వెంకటేశ్వర్లు ఆచారి ఆత్మకూరు సుబ్బారాయుడు ఆచారి దేవతి రమేష్ బాబు రంపాటి ప్రసాద్ ఒంటేరు సుధీర్ రెడ్డి చల్లా సుధీర్ రెడ్డి బొరిగర్ల రాధాకృష్ణ యనమల నరసింహులు గడ్డం వెంకటకృష్ణారెడ్డి గడ్డం వెంకటరమణ రెడ్డి ఓర్సు పెంచలయ్య మాదాల కమలేష్,బొగ్గవరపు సుధాకర్ బొగ్గవరపు తేజ ఆత్మకూరు యానాదయ్య మరియు గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

## హర్షం వ్యక్తం చేసిన దివ్యంగురాలు.



**మచిలీపట్నం డిసెంబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం మంగళవారం అవనిగడ్డ ప్రాంతంకు చెందిన ఓ దివ్యంగురాలు గత కొన్ని రోజుల క్రితం బ్యాటరీ బండి కోసం దరఖాస్తు చేసుకోంది. తన గ్రామం కు చెందిన వ్యక్తి బ్యాటరీ బండి ఇప్పిస్తానని కొన్ని రోజులుగా తిప్పుకున్నాడు. అలసిపోయిన ఆ దివ్యాంగ మహిళ వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి కామరాజును మంగళవారం తన కార్యాలయంలో కలిసి పరిస్థితిని వివరించింది. ఆ దివ్యాంగ మహిళలు చూసి వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి కామరాజు బ్యాటరీ సైకిల్ మంజూరు చేశారు. దీనితో ఆ మహిళ ఆనందానికి హద్దులు లేవు తనకు బ్యాటరీ బండి ఇచ్చిన అధికారికి ధన్యవాదాలు తెలిపి హర్షం వ్యక్తం చేసింది.మచిలీపట్నం వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి ఈ సందర్భంగా కృష్ణాజిల్లా దివ్యాంగులకు ఒక విజ్ఞప్తి చేశారు. దివ్యాంగులు మధ్య వ్యక్తులను నమ్మి మోసపోవద్దని దివ్యాంగులకు అవసరమైన పరికరాలను కృష్ణాజిల్లా వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారికి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. కార్యాలయం కు రాలేని పరిస్థితులలో ఫోన్ ద్వారా సంప్రదించాలని కోరారు.

# నరకప్రాయంగా రాజీవ్ గృహకల్ప పార్కు

- చెత్తాచెదారం, పిచ్చిమొక్కలతో 'డస్ట్ బిన్'గా మారిన వైనం!
- దోమల మోతతో డెంగ్యూ, మలేరియా ముప్పు.
- అధికారులు వస్తున్నారు.. చూస్తున్నారు.. వెళ్తున్నారు!









**కుత్బుల్లాపూర్/గాజులరామారం, డిసెంబర్ 29, (వార్తాప్రభ) :** ప్రజలకు ఆహ్లాదాన్ని పంచాల్సిన పార్కులు, అధికారుల నిర్లక్ష్యం మరియు కొందరు పౌరుల బాధ్యతా రాహిత్యం వల్ల వ్యాధుల నిలయాలుగా మారుతున్నాయి. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం సర్కిల్ పరిధిలోని జగద్గిరిగుట్ట రాజీవ్ గృహకల్ప, బ్లాక్ నంబర్ 7 సమీపంలో ఉన్న పార్కు ప్రస్తుతం శ్మశానవాటికను తలపిస్తోంది. పార్కు నిండా పేరుకుపోయిన చెత్తాచెదారం, టన్నుల కొద్దీ భవన నిర్మాణ వ్యర్థాలతో స్థానికులు నరకయాతన అనుభవిస్తున్నారు. ఒక్క 7 బ్లాక్ దగ్గరనే కాకుండా ఇక్కడున్న మిగతా రెండు పార్కులు కూడా ఇదే దుస్థితి నెలకొంది.

**అవగాహన లేని ప్రబుద్ధులు.. 'డంపింగ్ యార్డ్'గా పార్కులు:** ప్రతిరోజూ ఉదయం స్వచ్ఛ భారత్ చెత్త సేకరణ వాహనాలు ఇంటి ముందరకే వస్తున్నప్పటికీ, కొందరు ప్రబుద్ధులు మాత్రం తమ ఇళ్లలోని చెత్తను నేరుగా పార్కులోనే పడవేస్తున్నారు. ఇది చాలదన్నట్టు, రాజీవ్ గృహకల్పలో ఇళ్ల విస్తరణ (ఎక్స్టెన్షన్) పేరుతో పాత గోడలను కూల్చివేస్తున్న వారు, ఆ డిస్మెంటల్ (భవన వ్యర్థాలు) మొత్తాన్ని రహస్యంగా ఈ పార్కులోనే డంపు చేస్తున్నారు. దీనివల్ల పార్కులో ఇప్పుడు టన్నుల కొద్దీ మట్టి, సిమెంటు దిమ్మెలు పేరుకుపోయి, పార్కు ఉనికినే ప్రశ్నార్థకంగా మార్చాయి.

**పాములు, దోమలకు నిలయం:** సరైన నిర్వహణ లేకపోవడంతో పార్కులో పిచ్చిమొక్కలు అడవిలా పెరిగిపోయాయి. ఆ పొదల్లో పాములు, విషకీటకాలు చేరుతున్నాయని, ఇప్పటికే పలుమార్లు పాములు కనిపించడంతో ప్రాణభయంతో వణికిపోతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు, పేరుకుపోయిన చెత్త వల్ల రాత్రి వేళల్లో విపరీతమైన దోమలు ఇళ్లలోకి ప్రవేశిస్తున్నాయి. ఫలితంగా ఈ ప్రాంతంలో డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలి చిన్నపిల్లలు, వృద్ధులు ఆస్పత్రుల పాలవుతున్నారు.

**అధికారుల మొద్దునిద్ర.. డిప్యూటీ కమిషనర్ విజిటింగ్ కే పరిమితమా?** స్థానిక సమస్యలపై గాజులరామారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కు పలుమార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయింది. ఆయన ఇక్కడికి అనేకమార్లు పర్యవేక్షణకు వచ్చినప్పటికీ, కళ్లముందే కనిపిస్తున్న ఈ దుస్థితిని మాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వస్తున్నారు.. చూస్తున్నారు.. వెళ్తున్నారు తప్ప, సమస్య పరిష్కారానికి తట్టెడు మట్టి కూడా తీయడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**ప్రజల డిమాండ్:** "ప్రతి కాలనీలో పార్కులు పచ్చదనంతో కళకళలాడుతుంటే, మా బ్లాక్ నంబర్ 7 పార్కు మాత్రం చెత్త కుప్పగా ఎందుకు ఉంది?" అని స్థానికులు అధికారులను నిలదీస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు మొద్దునిద్ర వీడి, తక్షణమే పార్కులోని చెత్తను, భవన వ్యర్థాలను తొలగించాలని కోరుతున్నారు. పిచ్చిమొక్కలను తొలగించి, ఇతర కాలనీల్లో ఉన్న పార్కుల మాదిరిగా దీనిని కూడా సుందరంగా తీర్చిదిద్దాలని, లేనిపక్షంలో జిహెచ్ఎంసి కార్యాలయం ముందు నిరసనకు దిగుతామని హెచ్చరిస్తున్నారు.

## వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

గోవింద నామ స్మరణతో మార్మోగిన ఆలయ పరిసరాలు.





**ఘంటసాల: అవనిగడ్డ: డిసెంబర్ 30(వార్తాప్రభ ప్రతినిధి)** చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాల పరిధిలోని చారిత్రక శ్రీకాకుళేశ్వర స్వామి వారి ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామి వారు ఉత్తర ద్వార దర్శనంతో భక్తులను అనుగ్రహించారు. ఘంటసాల మండలం శ్రీకాకుళం గ్రామంలో వేంచేసియున్న స్వామివారు ఆది ఆంధ్ర మహా విష్ణువుగా ప్రసిద్ధి. ఆస్థాన మండపంలో పూజాకార్యక్రమాలు అనంతరం దేవేరుల సమేతుడై స్వామి వారు ఉత్తర ద్వార దర్శనం ఇచ్చారు. అనంతరం సాంప్రదాయ సంగీతం వాయిద్యాలు, భజన కళాకారులు ఆధ్యాత్మిక గీతాలాపన లతో, గోవింద నామ స్మరణతో ముందుకు సాగగా గరుడ వాహనంపై స్వామి, అమ్మవార్లు గ్రామోత్సవానికి భయలుదేరారు. ఆలయ సహాయ కమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు పర్యవేక్షణలో ఆలయ అర్చకులు సిబ్బంది ఉత్సవ వేడుకలను కొనసాగించారు. చల్లపల్లి సిఐ ఈశ్వరరావు బందోబస్తు నిర్వహించారు.

**చల్లపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో....** చల్లపల్లిలో వేంచేసియున్న శ్రీ గరుడ ఆంజనేయ సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీదేవీ భూదేవి సమేతుడై స్వామి వారు ఉత్తర ద్వార దర్శనం అనుగ్రహించారు. తెల్లవారుజామునుండే స్వామివారి దర్శనానికి భక్తులు బారులు తీరారు. చల్లపల్లి పోలీసులు బందోబస్తు నిర్వహించారు. హరినామస్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగాయి.

## నూతన సంవత్సర వేడుకల్లో అపశృతి దొర్లకుండా కఠిన చర్యలు- ఇన్స్పెక్టర్ రమేష్



**హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 30(వార్తాప్రభ)** నూతన సంవత్సర వేడుకల్లో అపశ్రుతులు దొర్లకుండా జిల్లా ఎస్ పి విద్యాసాగర్ నాయుడు ఐ పి ఎస్ ఆదేశాల మేరకు, గన్నవరం డి ఎస్ పి చలసాని శ్రీనివాస్ సూచనల మేరకు సర్కిల్ పరిధిలో కఠినమైన ఆంక్షలు విధించినట్లు హనుమాన్ జంక్షన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్. రమేష్ మంగళవారం రాత్రి సర్కిల్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు. బహిరంగ%శీ%గా పార్టీలు నిర్వహించటం, బహిరంగ ప్రదేశాల్లో చట్టవిరుద్ధమైన కార్యక్రమాలు నిర్వహించటం, బహిరంగ ప్రదేశాల్లో మందుగుండు సామాగ్రి కాల్చటం నిషేదమన్నారు. అలాగే రాష్ డ్రైవింగ్, మైనర్లు వాహనాలు నడిపితే వాహనాలను సీజ్ చేస్తామన్నారు. హనుమాన్ జంక్షన్ సర్కిల్ పరిధిలోనీ ముఖ్యమైన కూడళ్లలో పోలీస్ పికెట్ గస్తీ బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కావున పోలీస్ వారి సూచనల మేరకు నూతన సంవత్సర వేడుకలను ఇంటివద్దనే చేసుకోవాలని సర్కిల్ పరిధిలోని ప్రజలందరికి సర్కిల్ ఇన్స్పెక్టర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశం లో హనుమాన్ జంక్షన్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ వెలుగుల సురేష్, వీరవల్లి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఎం. శ్రీనివాస్ పాల్గొన్నారు.

## క్వాంటం టెక్నాలజీ వైపుగా సాగిన అడుగులు. రెండవ రోజు ఘనంగా ముగిసిన టెక్జైట్ 25' 2.0






**నూజివీడు: డిసెంబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నూజివీడు ట్రిపుల్ ఐటీలో టెక్జైట్ 25' 2.0 కార్యక్రమం మొదటి రోజు అద్భుత విజయంతో ముగిసింది. అనంతరం రెండవ రోజు కూడా అత్యంత వైభవంగా నిర్వహించబడింది. శాస్త్ర విజ్ఞానానికి కేంద్రబిందువుగా నిలిచిన ఈ కార్యక్రమం, విద్యార్థుల్లో శాస్త్ర%-%సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందిస్తూ, ఆలోచనలను ఆచరణలోకి తీసుకువచ్చే వేదికగా నిలిచింది. విజ్ఞానం, సృజనాత్మకత, నైపుణ్యాల సమ్మేళనంగా ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది. క్వాంటం టెక్నాలజీపై పెరుగుతున్న అవగాహన, ఆధునిక పరిశ్రమలపై దాని ప్రభావం, మానవ మనుగడలో దాని కీలక పాత్ర వంటి అంశాలను నిపుణులు సవివరంగా వివరించారు. ఈ చర్చలు విద్యార్థుల్లో శాస్త్రీయ దృష్టిని మరింత బలోపేతం చేసి, భవిష్యత్ సాంకేతిక అభివృద్ధికి అవసరమైన ఆలోచనలకు దారితీశాయి. నేటి తరం శాస్త్రసాంకేతిక రంగంలో పోషించాల్సిన పాత్రను స్పష్టంగా తెలియజేస్తూ, రేపటి సమాజాన్ని మారుస్తే అదే యువత ఆలోచనలేనని ఈ కార్యక్రమం చాటిచెప్పింది. టెక్జైట్ 25' 2.0 రెండవ రోజు భాగంగా నిర్వహించిన మెగా ఎక్స్పో కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా జ్ఞాన్ ఎల్లా (ఫౌండర్ %అ% సీటీవో- ఐక్యూ లీప్ రీసెర్చ్) మరియు రామ్ చింతలపూడి (గ్లోబల్ (స్ట్రాటజిస్ట్) పాల్గొన్నారు. విద్యార్థులు రూపొందించిన వినూత్న ప్రాజెక్టులు, చిన్న తరహా శాస్త్రీయ మోడల్స్ విద్యార్థులను ఆకట్టుకున్నాయి. సమాజ సమస్యలకు శాస్త్రీయ పరిష్కారాలను సూచించే ఈ ప్రదర్శనలు, విద్యార్థుల ఆలోచనా శక్తిని ప్రతిబింబించాయి. ఈ కార్యక్రమంలో శాస్త్ర విజ్ఞానం, సాంకేతికతలే దేశ అభివృద్ధికి పునాదులని ఈ టెక్ జైట్ నిరూపించింది. సరికొత్త ఆవిష్కరణల దిశగా ఈ కార్యక్రమాలు జరిగేలా యువతలో సరికొత్త ఆలోచనలకు పునాదులు వేశాయి. సాంస్కృతిక కార్యక్రమాలు కూడా రెండవ రోజున ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రముఖ గాయకుడు రోహిత్ అందించిన సంగీత ప్రదర్శన విద్యార్థులను ఉత్సాహభరితంగా ముంచెత్తింది. అలాగే చిత్రలహరి బ్యాండ్ సంగీత కార్యక్రమం సందర్శకులను ఆకట్టుకుని, కార్యక్రమానికి ప్రత్యేక ఉత్సవ వాతావరణాన్ని తీసుకొచ్చింది. శాస్త్ర విజ్ఞానం, సాంకేతిక ఆవిష్కరణలు, సాంస్కృతిక కార్యక్రమాల సమన్వయంగా నిర్వహించబడిన టెక్జైట్ 25' 2.0 విద్యార్థులకు ప్రేరణగా నిలిచి, భవిష్యత్తు శాస్త్రవేత్తలు, ఇంజినీర్లను తీర్చిదిద్దే వేదికగా విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమాన్ని ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ మరియు నూజివీడు క్యాంపస్ డైరెక్టర్ ఆచార్య సండ్ర అమరేంద్ర కుమార్, పరిపాలనాధికారి డా. లక్ష్మణరావు, డీన్ అకడమిక్స్ డా. ఎస్. చిరంజీవి పర్యవేక్షించారు.

## థాంక్యూ సీఎం సార్

### సిసిఏపీ అధ్యక్షులు పాస్టర్ మోసా అబ్రహాం



**కాకినాడ, డిసెంబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పాస్టర్లలకు 12 నెలల గౌరవ వేతనం విడుదల చేసిన కూటమి ప్రభుత్వనికి కృతజ్ఞతలు తెలియజేస్తూక్రిస్టియన్ కౌన్సిల్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పాస్టర్ మోసా అబ్రహాం ఆధ్వర్యంలో కాకినాడ దుమ్ములపేట విక్టరీ రివైవల్ సెంటర్ నందు థాంక్యూ సీఎం సార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దైవ సేవకులు సమావేశమై గౌరవ వేతనం నిమిత్తం థాంక్యూ సీఎం సార్ అంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు పాస్టర్ మోసా అబ్రహాం మాట్లాడుతూ రూ. 60 వేల గౌరవ వేతనం తమకు ఎంతో ఎన్నో అవసరతలను తీర్చుకోవడానికి ఉపయోగపడ్డాయని పాస్టర్స్ కొనియాడారు. తమను గుర్తించిన ప్రభుత్వానికి ఎప్పుడు కృతజ్ఞతలు కలిగి ఉంటామని తెలియజేశారు. యువగళం పాదయాత్రలో రాష్ట్ర మంత్రి లోకేష్ ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం ఈ పథకం అమలులోకి తీసుకుని వచ్చిందని కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కేక్ కట్ చేసి రాష్ట్ర ప్రభుత్వం కొరకు ప్రార్థనలు చేసారు. అదేవిధంగా ఇంకా గౌరవ వేతనం అందుకొని పాస్టర్లకు కూడా ప్రభుత్వం అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిషప్ పిఎన్. లాజరస్ , పాస్టర్ కె. మోజేష్ కుమార్, ఎస్. ప్రభాకర్ , సుభాష్, ఇమ్మానియేల్, పి. సాల్మన్, రాజు, ఆకాన్ ఏసుదాసు, కె. జార్జి బాబు

## డ్రగ్స్ బారినుండి విద్యార్థులను కాపాడటమే లక్ష్యంగా సంకల్పం కార్యక్రమం

### -జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్





**మంగళగిరి: డిసెంబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** డ్రగ్స్ బారినుండి విద్యార్థులను కాపాడటమే లక్ష్యంగా సంకల్పం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. మంగళవారం మంగళగిరి- తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి వడ్డేశ్వరం కేఎల్ యూనివర్సిటీ కాన్ఫరెన్స్ హాల్లో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు సంకల్పం, మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం అనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కేఎల్ యూనివర్సిటీ వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థలో విద్యార్థులతో మమేకమవడం సంతోషకరమన్నారు. ఇక్కడ చదవడం అదృష్టమని, ప్రతి ఒక్కరికీ ఈ అవకాశం దక్కదని, ఇక్కడి విద్య జీవితంలో ఉన్నత స్థాయికి తీసుకెళ్లే శక్తి కలిగి ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం డ్రగ్స్ సమస్య యువతపై తీవ్ర ప్రభావం చూపుతోందని, ఇది రాష్ట్రానికే కాక దేశవ్యాప్తంగా ఎదురవుతున్న పెద్ద సవాలుగా మారిందన్నారు. ముఖ్యంగా కాలేజీ వయస్సులోనే చాలా మంది డ్రగ్స్కు అలవాటు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో డ్రగ్స్ వినియోగం మెట్రో నగరాలకే పరిమితమై ఉండేదని, కానీ ఇప్పుడు గ్రామాలు, పాఠశాలల వరకు విస్తరించడం అత్యంత ప్రమాదకర పరిణామమన్నారు. అందుకే వివిధ స్కూళ్లు, కాలేజీలు, విద్యాసంస్థల్లో సంకల్పం కార్యక్రమం ద్వారా విద్యార్థులకు డ్రగ్స్ గురించి విస్తృత అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. డ్రగ్స్కు అలవాటు పడితే అవి శారీరకంగా, మానసికంగా వ్యక్తిని పూర్తిగా బలహీనపరుస్తాయని, చివరకు నేరాల వైపు నడిపిస్తాయని హెచ్చరించారు. డ్రగ్స్ కలిగి ఉండటం, వినియోగించడం, అమ్మడం, సరఫరా చేయడం అన్నీ ఎన్ డి పి ఎస్ చట్టం కింద తీవ్రమైన నేరాలుగా పరిగణిస్తారని తెలిపారు. డ్రగ్స్ కేసుల్లో బెయిల్ లభించకపోవడం, 20 సంవత్సరాల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉండటం, క్రిమినల్ హిస్టరీ ఏర్పడటం వల్ల భవిష్యత్తులో ఉద్యోగాలు, పాస్పోర్ట్, విదేశీ అవకాశాలు అన్నీ దెబ్బతింటాయని స్పష్టం చేశారు. చిన్న అలవాటు అనుకుని మొదలుపెట్టిన డ్రగ్స్ చివరకు జీవితాన్ని నాశనం చేస్తాయని, ప్రతి విద్యార్థికి ఉజ్వల భవిష్యత్తు ఉన్నందున ఇటువంటి ప్రమాదకర అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. గుంటూరు జిల్లాలో గడిచిన మూడు నెలల్లో సుమారు 200 మందిని డ్రగ్స్ కేసుల్లో అరెస్ట్ చేయడం జరిగిందని, సరఫరా దారులతో పాటు వినియోగదారులపైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. డ్రగ్స్కు అలవాటు పడిన విద్యార్థులను భవిష్యత్తు దృష్ట్యా ముందుగా కౌన్సిలింగ్ నిర్వహించి, తల్లిదండ్రుల సమక్షంలో అవగాహన కల్పించి పునరావాసం కల్పిస్తున్నామని తెలిపారు. అయితే సమస్య తీవ్రత దృష్ట్యా అవసరమైతే వినియోగదారులపై కూడా కేసులు నమోదు చేయాల్సి వస్తుందని పేర్కొన్నారు. డ్రగ్స్ సమాచారాన్ని తెలియజేసేందుకు కళాశాలలో డ్రాప్ బాక్స్ ఏర్పాటు చేస్తున్నామని, అందులో ఇచ్చే సమాచారాన్ని పూర్తిగా గోప్యంగా ఉంచి పోలీస్ శాఖ మాత్రమే చర్యలు తీసుకుంటుందని తెలిపారు. డ్రగ్స్ బారిన పడినవారిని అడిక్షన్ సెంటర్ల ద్వారా చికిత్స అందించి సాధారణ జీవనంలోకి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. బి స్మార్ట్, డోంట్ స్టార్ట్అనే నినాదంతో విద్యార్థులను డ్రగ్స్కు దూరంగా ఉంచేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కేఎల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి. పార్థసారథి వర్మ మాట్లాడుతూ ఈ వయస్సులో వచ్చే తప్పుడు ఆకర్షణలు జీవితాన్ని నాశనం చేస్తాయని, తల్లిదండ్రులు ఇచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. సంకల్పంవంటి కార్యక్రమాన్ని ప్రారంభించిన గుంటూరు జిల్లా ఎస్పీ జిందాల్ ను హృదయపూర్వకంగా అభినందించారు. జిల్లా అదనపు ఎస్పీ (ఏఆర్) ఏ. హనుమంతు డ్రగ్స్ వల్ల మనిషిలో వచ్చే మార్పులు, సమాజంపై దుష్ప్రభావాలను చూపే వీడియోల ద్వారా విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలోకేఎల్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ కె. సుబ్బారావు, జిల్లా అదనపు ఎస్పీలు జివి రమణమూర్తి , ఏటీవీ రవికుమార్, ఎస్బీ డీఎస్పీ శ్రీనివాసులు, ఎస్బీ సీఐలు అలహరి శ్రీనివాస్, రాంబాబు. ఐటి కోర్ సీఐ నిస్సార్ బాషా, తాడేపల్లి సీఐ వీరేంద్రబాబు, ఎస్సై ఖాజావలి తోపాటు ఇతర పోలీస్ అధికారులు, కళాశాల యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్..

### 2025లో 60 అద్భుత విజయాలు.



**కాకినాడ : డిసెంబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే పాలనలో నూతన ఒరవడి సృష్టిస్తూ, 2025 సంవత్సరంలో 60 అద్భుత విజయాలను సొంతం చేసుకుందని కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ పేర్కొన్నారు. ఈ ఏడాది కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలపై ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్రం 'స్వర్ణాంధ్ర' దిశగా వేగంగా అడుగులు వేస్తోందని ఆయన తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలను ప్రభుత్వం సూపర్ హిట్గా అమలు చేసిందని నవీన్ కుమార్ వెల్లడించారు. 'తల్లికి వందనం' ద్వారా 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ. 10,090 కోట్లు, 'దీపం-2' పథకం ద్వారా 2 కోట్ల ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశామని గుర్తుచేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా 3.25 కోట్ల మందికి లబ్ధి చేకూరిందన్నారు. అలాగే ఎన్టీఆర్ భరోసా కింద రికార్డు స్థాయిలో రూ. 50,000 కోట్లకు పైగా పెన్షన్లు అందజేశామని తెలిపారు. కేవలం సంక్షేమమే కాకుండా అభివృద్ధికి పెద్దపీట వేసామని నవీన్ కుమార్ అన్నారు. సీఐఐ సమ్మిట్ ద్వారా రూ. 13.25 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకున్నామని, తద్వారా 16.13 లక్షల ఉద్యోగాలకు మార్గం సుగమమైందన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 15,941 టీచర్ పోస్టులు, 5,757 కానిస్టేబుల్ పోస్టుల భర్తీ ప్రక్రియ చేపట్టడం యువత పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. రైతు సంక్షేమానికి కట్టుబడి 'అన్నదాత సుఖీభవ' కింద రూ. 6,310 కోట్లు జమ చేశామని, ధాన్యం సేకరణ డబ్బులు 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో వేశామని తెలిపారు. పోలవరం పనుల్లో వేగం పెంచడంతో పాటు, 100 రోజుల్లోనే హంద్రీనీవా కాలువ విస్తరణ పూర్తి చేశామని చెప్పారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ను అరికట్టడానికి 'ఈగల్ టాస్క్ ఫోర్స్' ఏర్పాటు చేశామని, తద్వారా క్రైమ్ రేట్ గణనీయంగా తగ్గిందని నవీన్ కుమార్ తెలిపారు. రోడ్ల మరమ్మతులకు రూ. 1,000 కోట్లు కేటాయించడమే కాకుండా, గ్రామాల్లో 'పల్లె పండుగ' ద్వారా 4,000 కి.మీ రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో, రాష్ట్ర ఆర్థికాభివృద్ధిని 11.28 శాతం డబుల్ డిజిట్ గ్రోత్కు చేర్చగలిగామని ఆయన హర్షం వ్యక్తం చేశారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని, 2025లో సాధించిన ఈ 60 విజయాలు కేవలం ఆరంభం మాత్రమేనని జ్యోతుల నవీన్ కుమార్ స్పష్టం చేశారు.

## స్పీడ్ ఆఫ్ డూయింగ్తో చేయూత..

- పెట్టుబడిదారులకు అన్ని విధాలా సహాయ సహకారాలు
- అవగాహన ఒప్పందాల మేరకు క్షేత్రస్థాయిలో చొరవ
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ, డిసెంబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రభుత్వ దార్శనికతతో పాటు గౌరవ ముఖ్యమంత్రి ఆకాంక్షలు అయిన స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త నినాదాలకు అనుగుణంగా జిల్లాలో పారిశ్రామిక రంగ అభివృద్ధికి చొరవ చూపుతున్నామని.. పెట్టుబడిదారులకు అన్ని విధాలా సహాయసహకారాలు అందిస్తామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ.. ఇటీవల విశాఖపట్నం పార్ట్నర్షిప్ సమ్మిట్%-%2025 సందర్భంగా అవగాహన ఒప్పందాలు (ఎంవోయూ) కుదుర్చుకున్న పారిశ్రామికవేత్తలతో సమావేశం నిర్వహించారు. ఈ ఒప్పందాలకు కార్యరూపమిచ్చి ప్రగతి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు సూచనలు చేశారు. పారిశ్రామికవేత్తలకు అవసరమైన సహాయసహకారాలపై చర్చించి పటిష్ట ప్రణాళిక ప్రకారం కార్యాచరణకు ఆదేశించారు. పరిశ్రమల స్థాపనకు అవసరమైన భూ సంబంధిత అంశాలపైనా సమావేశంలో చర్చించారు. విజయవాడ, నందిగామ, తిరువూరు డివిజన్ల పరిధిలో ల్యాండ్ బ్యాంకు వివరాలతో సమగ్ర నివేదికలను సిద్ధం చేయాలని ఆర్డీవోలకు సూచించారు. రోజువారీ లక్ష్యాలను నిర్దేశించుకొని పరిశ్రమల స్థాపనకు అనువైన వాతావరణం కల్పించాలని ఆదేశించారు. నిరంతర సమీక్షల ద్వారా లోటుపాట్లను సవరించుకుంటూ ముందుకెళ్లాల్సిన అవసరముందని స్పష్టం చేశారు. ప్రత్యేక సమావేశాల వల్ల పరిశ్రమల స్థాపనకు భూమి సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు.. అధికారులు- పరిశ్రమల మధ్య సమన్వయం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. స్థానికంగా ఉపాధి అవకాశాలను విస్తృతం చేయడం, జిల్లా స్థూల ఉత్పత్తి వృద్ధి తదితర లక్ష్యాలకు అనుగుణంగా పారిశ్రామిక రంగ అభివృద్ధిలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాంకో సిమెంట్స్, అమరావతి బోటింగ్ క్లబ్, నవతరం సినీ స్టూడియోస్ తదితర సంస్థలకు చెందిన పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు. అలాగే ఈ సమావేశంలో ఏపీఐఐసీ, జిల్లా పరిశ్రమల కేంద్రం, పర్యాటక శాఖ అధికారులు పాల్గొన్నారు.

## కొండలమ్మను దర్శించుకున్న గౌరవ సీనియర్ సివిల్ జడ్జి



**గుడ్లవల్లేరు: డిసెంబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మండలంలోని వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారిని గౌరవ గుడివాడ సీనియర్ సివిల్ జడ్జి శ్రీ ఎస్. వాసుదేవ్ కుటుంబ సమేతంగా మంగళవారం రాత్రి దర్శించుకున్నారు. వారిని ఆలయ ఈఓ ఆకుల కొండలరావు సన్మానించి అమ్మవారి చిత్రపటంతో పాటు లడ్డూ ప్రసాదాలను అందించారు. తొలుత వారి పేరిట అమ్మవారికి వేద పండితులు ప్రత్యేక పూజలను ఒనరించారు.

## వైకుంఠ ఏకాదశి శ్రీరామగిరి ప్రదక్షిణలో చిలుకూరి రామ్ కుమార్



**రౌతులపూడి డిసెంబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వైకుంఠ ఏకాదశి సందర్భంగా రౌతులపూడి మండలం ములగపూడి గ్రామంలోని శ్రీరామగిరి ఆలయంలో నిర్వహించిన గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో కాకినాడ జిల్లా భాజపా పూర్వ అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్ పాల్గొన్నారు. శ్రీరామ పాదుకులను శిరస్సున ధరించి, పల్లకీ మోస్తూ ప్రదక్షిణ చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన వైద్య, పోలీసు సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమం కార్యక్రమంలో కొరుప్రోలు నానాజీ, గజ్జి దొర, ఆయాగ్రామ భక్తులు గిరి ప్రదక్షిణలో పాల్గొన్నారు.

# గోపికా గీతం

**(తిరుప్పావై) ధనుర్మాస స్నాన, వ్రత సంకీర్తనం**

**పాశురాం - 15**



"ఎల్లే! ఇళంకిళియే! ఇన్నముఅంగుడియో
చిల్లెన్ట్రు అళైయేన్మిన్ నజ్ఞమీర్ పోదరుగిన్రేన్
వల్లై ఉన్ కట్టురైగళ్ పణ్డేయున్ వాయఱిదుమ్
వల్లీర్గళ్ నీజ్ఞళే నానేదా నాయుడుగ
ఒల్లై నీ పోదాయ్ ఉనక్కెన్న వేఱుడైయై
ఎల్లారుమ్ పోందారో? పోందార్ పోన్దెణ్ణిక్కొళ్
వల్లానై కొన్రానై మాత్తారై మాత్తళిక్క
వల్లానై మాయనై ప్పాడేలో రెమ్బావాయ్."

**వివరణ:** గొల్లభామలు సంవాదం – అహంకార రాహిత్యం తిరుప్పావైలో ఈ పాశురానికి ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఇది బయట ఉన్న గొల్లభామలకు, లోపల ఉన్న గోపికకు మధ్య జరిగే ఒక ఆసక్తికరమైన, చమత్కారమైన సంభాషణ (సంవాదం).

**1. బయట ఉన్న గొల్లభామలు:** "ఏమే! ఓ చిలుకల కొలికి (ఇళంకిళియే)! తీయగా మాట్లాడే దానా! ఇంకా నిద్రపోతున్నావా? ఇది తగునా?"

**2. లోపల ఉన్న గోపిక:** "అయ్యో! నన్ను అంత కఠినంగా, గట్టిగా పిలవకండి (చిల్లెన్ట్రు అళైయేన్మిన్). ఓ పూర్ణులారా! ఇదిగో ఇప్పుడే వస్తున్నాను."

**3. బయట ఉన్న గొల్లభామలు:** "నీ మాటల గడసరితనం (కట్టురైగళ్), నీ వాక్చాతుర్యం మాకు పాతదే కదా! మాకు తెలియనిదా? నీ మాటలతో మమ్మల్ని మాయ చేయకు."

**4. లోపల ఉన్న గోపిక (శరణాగతితో):** "సరేలే! మీరే గెలిచారు (వల్లీర్గళ్). వాదించడం ఎందుకు? మీరే సమర్థులు. నేనే ఓడాను, తప్పు నాదే అనుకోండి (నానేదా నాయుడుగ). నా అహంకారాన్ని వదిలివేస్తున్నాను."

**5. ప్రశ్న–జవాబు:** లోపలి గోపిక: "సరే, మీ హడావిడి చూస్తుంటే అందరూ వచ్చినట్టేనా? (ఎల్లారుమ్ పోందారో?)"

**బయట గొల్లభామలు:** "అందరూ వచ్చారు. కావాలంటే బయటకు వచ్చి నువ్వే లెక్కపెట్టుకో (పోన్దు ఎణ్ణిక్కొళ్). కువలయాపీడము అనే మదపుటేనుగును చంపినవానిని (వల్లానై కొన్రానై), శత్రువుల గర్వాన్ని అణిచివేసే ఆ మాయావి అయిన శ్రీకృష్ణుని కీర్తించడానికి రా!"

**సందేశం – సమష్టి భావన**

ఈ పాశురం భక్తుల మధ్య ఉండవలసిన సఖ్యతను, వినయాన్ని తెలియజేస్తుంది.

**అహంకార త్యాగం:** "నేనే ఓడాను, మీరే గెలిచారు" అని ఒప్పుకోవడం బలహీనత కాదు, అది గొప్ప సంస్కారం. భక్తుల మధ్య వాదనలు ఉండకూడదు, కేవలం భగవత్ సేవ మాత్రమే ముఖ్యం.

**అందరూ ఒక్కటే:** "అందరూ వచ్చారా?" అని అడగడం ద్వారా, ఏ ఒక్కరు లేకపోయినా ఆ వ్రతం పూర్తికాదని, అందరూ కలిసి వెళితేనే భగవంతుని అనుగ్రహం లభిస్తుందని అర్థం.

**శత్రు నాశనం:** మనలోని అహంకారం, ద్వేషం అనే శత్రువులను ఆ కృష్ణుడు నాశనం చేస్తాడు.

**పిలుపు:** "ఓ గొల్లభామలారా! మాటల పోటీలు వద్దు. మనసులోని బేధాభిప్రాయాలు వీడి, అందరం ఒక్కటవుదాం. ఆ మదపుటేనుగును సంహరించిన వీరుని, మన మదిని దోచిన గోపాలుని కలిసి కీర్తిద్దాం. రండి, పరమానందంలో ఓలలాడుదాం!"

// ఆండాళ్ తిరువడిగళే శరణం//

**–రచయిత: వై.ఎస్. యాదవ్,**
**చైర్మన్, జై యాదవ్ జై మాధవ్ ట్రస్ట్.**

## ఎరువుల వ్యాపారులపై దాడి చేసిన ఎస్ఐని శిక్షించాలి-డా. కొల్లూరి డిమాండ్



**పెడన,డిసెంబర్ 30 (వార్తాప్రభ) :** ప్రకాశం జిల్లా పొదిలి ఎరువుల వ్యాపారులైన తండ్రి యాదాల కోటేశ్వరరావు కుమారుడు అవినాష్ పై పొదిలి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ వేమన చేసిన దాడిని అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్స్) వ్యవస్థాపకులు డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్న) మంగళ వారం ఉక ప్రకటనలో ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొదిలిలో ప్రముఖ ఎరువుల వ్యాపారి అవినాష్ షాపు ముందు ఎరువులను దింపటానికి ఆగిన లారీ ట్రాఫిక్ జామ్ అయిందని విచక్షణారహితంగా అవినాష్ పై దాడి బలవంతంగా పోలీస్ జీపు ఎక్కించి జీపులో తన్నుకుంటూ పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లిన సబ్ ఇన్స్పెక్టర్ వేమన పద్ధతి సరికాదని డా. కొల్లూరి ఖండించారు. సమాజంలోని ప్రజలకు నిస్వార్ధ సేవలు అందించే ఆర్యవైశ్య వ్యాపార కుటుంబంపై ఎస్సై వేమన చేసిన దాడిపై పోలీస్ ఉన్నత అధికారులుచే విచారణ చేపట్టి ఎస్సై పై తగు చర్యలు తీసుకోవాలని డి జి పి హరీష్ కుమార్ గుప్తా సీఎం నారా చంద్రబాబు నాయుడు హోం మంత్రి వంగలపూడి అనిత తదితరులకు డా. కొల్లూరి విజ్ఞప్తి చేశారు. ఎరువుల వ్యాపారులు కోటేశ్వరరావు అవినాష్ లపై దాడిని ఖండించిన వారిలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ కృష్ణాజిల్లా అధ్యక్షులు మామిడి ప్రసాద్ ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఉపాధ్యక్షులు ఉదయగిరి గోపాల్ కృష్ణాజిల్లా ఆర్యవైశ్య సంఘం అధికార ప్రతినిధి చిట్టూరి పశుపతినాథ్ బాబు పెడన మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దేసు శ్రీనివాస్ వర్తక వాణిజ్య మండలి వైస్ చైర్మన్ చిలకల శ్రీనివాస్ గుప్తా పెడన మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దేసు శ్రీనివాస్ శ్రీ వాసవి మహిళా మండలి అధ్యక్షురాలు మామిడి సావిత్రి కేసిజిఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన అధ్యక్షురాలు కొమ్మూరి విజయదుర్గ తదితరులు ఉన్నారు.

## వైద్య సిబ్బంది, ప్రజల తీరు మారాలి

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు.

**ప్రజల బాధ్యత..** ప్రజారోగ్య పరిరక్షణ కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ఈ లక్ష్య సాధనకు ప్రజల పూర్తి భాగస్వామ్యం కీలకమని మంగళవారంనాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. వ్యక్తిగత పరిశుభ్రత, నివాస ప్రాంతాల్లో పారిశుధ్యం, ఆరోగ్యకరమైన జీవన విధానం పట్ల ప్రజలు శ్రద్ధ వహించాలని మంత్రి కోరారు. వేగంగా విస్తరిస్తున్న మధుమేహం (బ్లడ్ షుగర్), రక్తపోటు(బ్లడ్ ప్రెషర్), క్యాన్సర్ వంటి అసంక్రమణ (నాన్ కమ్యునకబుల్ డిసీజెస్) వ్యాధులకు అరికట్టడానికి ప్రజల జీవన విధానంలో సమగ్ర మార్పుల అవసరాన్ని మంత్రి నొక్కివక్కాణించారు. ఆరోగ్యకరమైన ఆహారం, నిత్య వ్యాయామం, యోగా మరియు ధ్యానం ప్రక్రియల ద్వారా శారీరక, మానసిక ఆరోగ్య పరిరక్షణపై ప్రజలు దృష్టి పెట్టాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ విజ్ఞప్తి చేశారు.

# శ్రీ కొండలమ్మ అమ్మవారి 2026 క్యాలెండర్లు ఆవిష్కరించిన ఎమ్మెల్యే వెనిగండ్ల..



**గుడివాడ,డిసెంబర్ 30 (వార్తాప్రభ) :** శ్రీ కొండలమ్మ వారి కరుణాకటాక్షాలతో కొత్త సంవత్సరంలో ప్రజలందరికీ శుభాలు కలగాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు. ప్రసిద్ధిగాంచిన గుడ్లవల్లేరు మండలం వేమవరం గ్రామంలోని శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థాన 2026 నూతన సంవత్సర క్యాలెండర్లను ప్రజా వేదిక కార్యాలయంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము, కూటమి నాయకులకు వేద పండితులు వేద ఆశీర్వచనాలు అందించి అమ్మవారి కంకణాలు కట్టి ప్రసాదం అందించారు. అమ్మవారి ఆశీస్సులతో గడిచిన ఏడాది కాలంలో గుడివాడ నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకున్నామని ఎమ్మెల్యే రాము అన్నారు. కొత్త సంవత్సరంలో కూడా గుడివాడ అభివృద్ధి పనులు అమ్మవారి దీవెనలతో దిగ్విజయంగా జరగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వర రావు, శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానం కమిటీ చైర్మన్ ఈడే మోహన్, ఆలయ ఈ.వో ఆకుల కొండలరావు, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, పండ్రాజు సాంబశివరావు, మల్లిపెద్ది సుబ్రహ్మణ్యం, రామిదేని వేణు, పెద్దు వీరభద్రరావు, యార్లగడ్డ సుధారాణి, సింగవరపు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు మంచి చేయడంలో.. నెంబర్ వన్ టిడిపి..

**● 31మంది లబ్ధిదారులకు రూ.17లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించిన ఎమ్మెల్యే రాము..**





**గుడివాడ,డిసెంబర్ 30 (వార్తాప్రభ) :** పేదలకు మంచి చేయడంలో ఎప్పుడు టిడిపినే నెంబర్ వన్ గా ఉంటుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. స్థానిక ప్రజావేదిక కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని 31 మంది లబ్ధిదారులకు 17 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే రాము అందజేశారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న పలువురు లబ్ధిదారులు ఎమ్మెల్యే రాము మరియు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తరువాత ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ వివిధ సమస్యలతో చికిత్సలు చేయించుకున్న వారిలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నవారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. గత పాలనలో సీఎంఆర్ఎఫ్ విధులు ఎక్కడికి పోయాయో ఎవరికీ తెలియదన్నారు. కూటమి ప్రభుత్వ 18 నెలల పాలనలో రికార్డు స్థాయిలో రూ.3.58 కోట్ల ముఖ్యమంత్రి సహాయ నిధి నగదు పంపిణీ చేసినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ ప్రజల అవసరాలను గుర్తించి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారన్నారు. ప్రజల మంచి కోసం కష్టపడుతున్న సీఎం చంద్రబాబుకు ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాలని ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, టిడిపి నాయకులు పండ్రాజు సాంబయ్య, చేకూరు జగన్మోహన్రావు, సర్పంచ్ రాధాకృష్ణ, పట్టణ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

**● శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో స్వామి వారి ఉత్తర ద్వారా దర్శనాన్ని ప్రారంభించిన ఎపి ఎస్డబ్ల్యుసి చైర్మన్ రావి.. ● క్యూలైన్లలో వేలాదిగా బారులు తీరిన భక్తులు..**





**గుడివాడ,డిసెంబర్ 30 (వార్తాప్రభ) :** పట్టణంలోని వైష్ణవ దేవాలయాల్లో మంగళవారం తెల్లవారుజాము నుండి వైకుంఠ ఏకాదశి శోభ నెలకొంది. పలు ముక్కోటి ఏకాదశి పర్వదిన వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ప్రసిద్ధిగాంచిన జగన్నాథపురం లోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో స్వామివారు ఉత్తర ద్వారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు ఉత్తర ద్వారా దర్శనాన్ని ప్రారంభించి భక్తులతో కలిసి స్వామివారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకునేందుకు వేలాదిగా వచ్చిన భక్తులకు దేవాదాయ శాఖ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తెల్లవారుజాము మూడు గంటల నుండి క్యూ లైన్లలో భక్తులు బారులు తీరారు. వేద పండితులు వేదాంతం అప్పలాచారి ఉత్తర ద్వారంలో దర్శనమిచ్చిన ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దేవస్థానంలో ముత్యాల అంగీ అలంకరణలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. అంగరంగ వైభవంగా జరుగుతున్న ముక్కోటి ఏకాదశి వేడుకల్లో పాల్గొనడం సంతోషకరమని రావి హర్షం వ్యక్తం చేశారు. ప్రజలందరిపై స్వామివారి దీవెనలు ఉండాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఉత్తర ద్వార దర్శనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు దంపతులు, దేవస్థానం ఈవో కందుల గోపాలరావు, ఉత్సవ కమిటీ చైర్మన్ లింగం శివరామ ప్రసాద్, కమిటీ సభ్యులు కృష్ణారావు, కొడాలి విజయలక్ష్మి, గూడపాటి సునీత, పంతంగి హేమ, డా॥ కొడాలి సోమసుందరరావు, ఆండాళ్ గోష్టి సభ్యులు, పలువురు అధికార, అనధికార ప్రముఖులు మరియు పెద్ద ఎత్తున భక్తులు తదితరులు పాల్గొనగా.. ఎన్సిసి వాలంటీర్లు, పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

**భక్తులకు 1200 లీటర్ల పాలు పంపిణీ చేసిన నెరుసు.. :** ప్రతి ఏటా మాదిరిగానే పట్టణ కళాకారుల సంఘం గౌరవాధ్యక్షుడు, వెంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ నెరుసు చింతయ్య ఆధ్వర్యాన 1200 లీటర్ల పాలను భక్తులకు పంపిణీ చేశారు. పాలు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎస్డబ్ల్యూసీ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ చింతయ్య ఆధ్వర్యాన భక్తులకు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ జయరాం ఎన్ విజయ్.. జి. శ్రీనివాస్, పి రామాంజనేయులు, పి వెంకటేశ్వరరావు, కె కిషోర్, ఎన్ దుర్గా ప్రసాద్, ఎన్ రాజ్కుమార్, జి బుజ్జి, ఎం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో.. :** ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని వాసవీ చౌక్లోని కళ్యాణ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో వందలాది మంది భక్తులు ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. పై కార్యక్రమంలో ఆర్యవైశ్య కళ్యాణ మందిర నిర్వహణ సంఘం అధ్యక్షులు పోకూరి మోహనరావు, సంఘ ప్రముఖులు టివిబిఎల్ నాగేశ్వరరావు, శేగు వెంకట రామారావు, గోకవరపు నగేష్, టి వి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# సంఘ సంక్షేమం కోసం కృషి చేయాలి

**● రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.మల్లేశ్వరరావు ● నాలుగవ తరగతి ఉద్యోగుల భవనం స్వాధీనం**




**కాకినాడ,డిసెంబర్ 30 (వార్తాప్రభ) :** సంఘ సభ్యుల సంక్షేమం కోసం కృషి చేయాలని ఆల్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.మల్లేశ్వరరావు అన్నారు. మంగళవారం కాకినాడ పాత బస్ స్టాండ్ సమీపంలో గల ఆ సంఘం భవనంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంఘ సంక్షేమం, సభ్యుల సమస్యలు పరిష్కారానికి సంబంధించిన కార్యకలాపాలు కోసం ఈ భవనం అందుబాటులో ఉంటుందని ప్రతి ఒక్కరికీ ఈ భవనం ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు చిన పాపారావు మాట్లాడుతూ గత 14సంవత్సరాలుగా అన్యాక్రాంతంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘ భవనంను సంఘ నాయకులు గత 24వ తేదీన భవనం స్వాధీనం చేసుకోవడం జరిగిందని ,దాతల సహకారంతో ఈ భవనం అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. సాయంత్రం 5గంటల నుండి 8గంటల వరకు ఈ భవనంలో నాయకులు అందుబాటులో ఉంటారని ఎవరికి ఏ సమస్య వచ్చినా ఈ కార్యాలయానికి రావచ్చునని తెలిపారు. ఈక్రమంలో ఆల్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నాలుగో తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం అమరావతి అధ్యక్షులు ఎస్.మల్లేశ్వరరావు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు పాపారావు,జిల్లా కార్యదర్శి ఖండవల్లి చంద్రశేఖర్, డివిజన్ అధ్యక్షులు ఎస్. సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు ఈ సత్యనారాయణ, సిహెచ్ చిన్నారావు, సవరపు నాగేంద్ర ,కొమ్ముకూరి పోతురాజు, బి. త్రిమూర్తులు, జిల్లా ఉపాధ్యక్షులు ఆల్ల నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

# వీరవల్లి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రీసర్వే ప్రాజెక్టుపై గ్రామసభ



**హనుమాన్ జంక్షన్,డిసెంబర్ 30 (వార్తాప్రభ) :** వీరవల్లి గ్రామంలో జనవరి రెండవ తారీఖు నుండి ప్రారంభించనున్న నేపథ్యంలో రీ సర్వే ప్రాజెక్టుపై వీరవల్లి గ్రామ సచివాలయం– 2 నందు గ్రామసభ నిర్వహించారు. ఈ సభకు వీరవల్లి గ్రామ ఆయకట్టు రైతులు పాల్గొన్నారు. రీసర్వే ప్రారంభమైనప్పుడు రైతులు సచివాలయంలో పత్రాలు సమర్పించాలని కోరారు. సంబంధిత భూమికి సంబంధించిన దస్తావేజు పట్టాదారు పాసుపుస్తకం ఆధార్ జిరాక్స్ ,బ్యాంకు ఎకౌంటు జిరాక్స్ , రెండు పాస్ పోర్ట్ ఫోటోలు, ఫోన్ నెంబరు ఇవి అన్నియు కూడా గ్రామ సచివాలయం లో రెవెన్యూ అధికారికి అందించాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ రాజేంద్ర, సర్పంచ్ పిల్లా అనిత, గుండపనేని ఉమా వరప్రసాద్, ఉప సర్పంచ్ లంక అజయ్, ఎంపిటిసి అమృతవల్లి సూర్యనారాయణ , ఈఓపిఆర్డి నళినీకాంత్ , వీఆర్వో సునీల్ కుమార్, నాగరాజు , వీఆర్ ఏ కోటేశ్వరరావు, పంచాయతీ ఈవో హరికృష్ణ, విలేజ్ సర్వేయర్లు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన 'వీ.కే.ఆర్ స్పోర్ట్స్ మీట్ 2025'




**గుడివాడ,డిసెంబర్ 30 (వార్తాప్రభ) :** పుస్తక జ్ఞానంతో పాటు క్రీడలు విద్యార్థుల శారీరక, మానసిక పటుత్వాన్ని పెంచుతాయని వీ.కే.ఆర్, వీ.యన్.బీ అండ్ ఏ.జి.కె కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాల సెక్రటరి మరియు కరస్పాండెంట్ వేములపల్లి కోదండరామయ్య అన్నారు. రెండు రోజుల పాటు జరిగే "వీ.కే.ఆర్ స్పోర్ట్స్ మీట్ 2025" క్రీడల పోటీలను రిబ్బన్ కటింగ్ చేసిన అనంతరం టాస్ వేసి ప్రారంభించారు. ఈ ఇండోర్ మరియు ఔట్ డోర్ పోటీలలో బీ.టెక్ మరియు యం.బీ.ఏ విద్యార్థినీ, విద్యార్థులు కబడ్డీ, వాలీ బాల్, ఖోఖో, చెస్, కేరమ్స్, త్రో బాల్, షాట్ పుట్, క్రికెట్ మరియు టెన్నీకాయిట్ లలో జట్టుల వారీగా విద్యార్థులు పోటీలలో పాల్గొనున్నారు. ఆసక్తి గల అధ్యాపకులకు క్రికెట్ పోటీని నిర్వహిస్తారు. గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు కళాశాల వార్షికోత్సవం రోజున జ్ఞాపికలు, పతకాలు, మరియు ప్రశంసా పత్రాలను బహూకరించడం జరుగుతుందని అకడమిక్ డైరెక్టర్ బి. కళ్యాణ్ కుమార్ తెలిపారు. క్రీడల ప్రారంభోత్సవం లో ప్రిన్సిపాల్ డా. ఎస్.హెచ్.వి.ప్రసాదరావు, "వీ.కే.ఆర్ స్పోర్ట్స్ మీట్ 2025" సమన్వయకర్తలు డా. జి.మురళీకృష్ణ మరియు ముక్కపాటి నరేంద్ర, ఫిజికల్ డైరెక్టర్ వి.అవినాష్, డీన్స్, విభాగాధిపతులు, అధ్యాపకులు, నాన్ టీచింగ్ స్టాఫ్ మరియు విద్యార్థులు పాల్గొంటారు.

# గుడివాడ వాకర్స్ అసోసియేషన్కు అవార్డుల పంట

**● అధ్యక్షుడు డివి సత్యనారాయణ & టీం సభ్యులకు వాకర్స్ మిత్రుల అభినందనలు..**



**గుడివాడ,డిసెంబర్ 30 (వార్తాప్రభ) :** గుడివాడ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డివి సత్యనారాయణ అధ్వర్యాన అందించిన అత్యుత్తమ సేవలకు గాను పలు అవార్డులను సొంతం చేసుకున్నారు. ఈ అవార్డులను ఇటీవల నిర్వహించిన సమావేశంలో వాకర్స్ నేతల నుండి డివి సత్యనారాయణ టీం అందుకుంది. ఈ సందర్భంగా అధ్యక్షుడు సత్యనారాయణ మాట్లాడుతూ తన పదవీ కాలంలో నిర్వహించిన సేవలకు గాను పలు అవార్డులు రావడం పట్ల ఆనందంగా ఉందన్నారు. సహకరించిన తన టీం సభ్యులందరికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గవర్నర్ సనకా సుబ్బారావు, కార్యదర్శి మామిళ్ళపల్లి లక్ష్మీనారాయణరెడ్డి, కోశాధికారి చలువాది వెంకట మోహనరావు, వాకర్స్ నేతలు ఎం వీరశేఖర్, తాతా భాస్కర్, మామిడి నరేంద్ర, సి.హెచ్ మల్లిక్, డా॥ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పలువురిని పరామర్శించిన కూటమి నాయకులు....



**కృత్తివెన్ను,డిసెంబర్ 30 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలంలో చినగొల్లపాలెం పంచాయతీ పరిధి లోని చినగొల్లపాలెం లో ఆరోగ్యసమస్యలతో బాధపడుతున్న వారిని మంగళవారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కర్రింశెట్టి తాతాజీ కర్రింశెట్టి సత్తియ్యన పులపర్తి బుజ్జయ్య, మాజీ సర్పంచ్ కొప్పినేడి హనుమంతు రావు ,అన్నాజుశీను తల్లి, ఇటీవల కరెంట్ షాక్ వల్ల ప్రమాదం కు గురైచికిత్సపొందుతున్న ఆరెపల్లి రాంబాబు బావమరిదని పరామర్శించి యోగక్షేమాలుఅడిగితెలుసుకున్న మండల కూటమి నాయకులు.ఈ కార్యక్రమం లో టీడీపీ సీనియర్ నాయకులు పిన్నెంటి రత్తయ్య మాజీ నీటి సంఘం అధ్యక్షులు దాసరి ఆదినారాయణ చిటకినేని మోహనరావు కొప్పర్తిరంగారావు కర్రింశెట్టి చిన్నారి సానారాంబాబు గుడిశేవపోతరాజ యాళ్ళ శ్యామ్ బాబు ఆరేపల్లి రాంబాబు అన్నాజుశీను, సురేష్,గుడిశేవ ఏడుకొండలు, నరేష్,బొలిశెట్టిశీనుమరియు కూటమి నాయకులు.

# కోపా ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పారితోషకాలు



**విస్సన్నపేట,డిసెంబర్ 30 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో 20 సంవత్సరాలుగా కాపు అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ ఎయిడ్ ఫర్ ఫోర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెరిట్ విద్యార్థులకు అందిస్తున్నట్లు కోపా డైరెక్టర్ మరియు కోశాధికారి టి నరేంద్రబాబు తెలియజేశారు. జనవరి 25వ తేదీన 250 మంది విద్యార్థులకు కృష్ణదేవరాయ పేద బలహీన వర్గాల సహాయనిధి గుంటూరు 4,50,000, కోప ట్రస్ట్ ఆధ్వర్యంలో 5,50,000 వెరసి పది లక్షల రూపాయలు పంపిణీ చేయనున్నట్లు ఆయన చెప్పారు. 400కు పైగా అప్లికేషన్ స్క్రూటీనీ ద్వారా 250 మంది మెరిట్ విద్యార్థులను కమిటీ సెలెక్ట్ చేయటం జరిగిందని గత 19 సంవత్సరాల గా 3560 విద్యార్థిని విద్యార్థులకు 91,57,000 రూపాయలను అందించామని చెప్పారు. దాతల సహకారంతో పాటు గతంలో లబ్ధి పొందిన అలనాటి విద్యార్థులు సహాయ సహకారాలతో ముందుకు వెళుతున్నట్లు నరేంద్రబాబు తెలిపారు.

# మంత్రివర్యులు కొలుసు పార్థసారథి ఆధ్వర్యంలో సంక్రాంతి మెగా బహుమతులు,ప్రథమ రూ.30వేలు, ద్వితీయ రూ.20 వేలు. తృతీయ రూ.10 వేలు

- జనవరి. 9,10,11 తేదీలలో సంక్రాంతి సంబరాల్లో వివిధ పోటీలు



**నూజివీడు/ఏలూరు,డిసెంబర్ 30 (వార్తాప్రభ) :** నూజివీడు నియోజకవర్గ స్థాయిలో సంక్రాంతి సంబరాలు పురస్కరించుకొని రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి ఆధ్వర్యంలో వచ్చే జనవరి అనగా సంక్రాంతికి 9,10,11.వ తేదీలలో కనీ వినీ ఎరుగని బ్రహ్మాండమైన సంక్రాంతి సంబరాలు మీర్జాపురం గ్రామంలో ఏర్పాటు చేసి ఈ సందర్భంగా వివిధ పోటీలు నిర్వహించి,పోటీలో పాల్గొన్న విజేతలకు మెగా నగదు బహుమతులు ప్రకటించారు. ఈ పోటీలు నూజివీడు మండలం మీర్జాపురం గ్రామంలో 9,10,11వ తేదీల్లో ఉదయం:9 గంటల నుండి (వారధి) సంక్రాంతి సంబరాలు జరుగును. పోటీల్లో కబాడీ, ముగ్గులు, పాలు,పశువుల అందాల పోటీలు,తదితర విభాగాలు నిర్వహిస్తారు. పోటీల్లో పాల్గొన్న విజేతలకు నగదు బహుమతులు మంత్రివర్యులు అందజేస్తారు. కబాడి పోటీ విజేతలకు ప్రథమ బహుమతి రూ.30వేలు ద్వితీయ బహుమతి రూ.20వేలు తృతీయ బహుమతి రూ.10వేలు ముగ్గులు, పాలు, పాడి పశువుల అందాల పోటీ విజేతలకు ప్రథమ బహుమతి, రూ.25వేలు ద్వితీయ బహుమతి రూ.15వేలు తృతీయ బహుమతి రూ.10 వేలు అందజేస్తారు. 9,10,11 వ తేదీల్లో ఉదయం:9గంటల నుండి మూడు రోజుల పాటు నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తారు. 10 దేదీన పాడి పశువుల, పాల పోటీలు, ఆవు దూడ అందాల పోటీలు. 11 వ, తేదీన మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తారు.మరియు పోటీల్లో పాల్గొన్న అందరికీ బహుమతి ప్రదానం చేయబడును. మరియు మూడురోజుల గంగిరెడ్డి విన్యాసాలు, గొబ్బెమ్మలు,ఆటల పోటీలు రక రకాల విన్యాసాలు జరుగును.ఈ పోటీల్లో పాల్గొన వలసిన వారు జనవరి 4వ తేదీ లోపు నమోదు చేసుకోవాలని వారిది కమిటీ కోరుచున్నాను. కావున నూజివీడు నియోజకవర్గంలో ఆసక్తి గల వారందరూ కూడా కబడ్డీ పోటీలు మరియు పాల పోటీలు ,ఆవు దూడ అందాల పోటీలు,మరియు ముగ్గుల పోటీల్లో తమ తమ అభిరుచిని బట్టి ఆశక్తి కలవారు కమిటీ వారిని కలిసి వారి వారి వివరాలను నమోదు చేసుకుని సంబరాల్లో పాల్గొని విజేతలుగా నిలవాలని ప్రైజులను మరియు ప్రైస్ మనీ లను అందుకోవాలని కోరుచున్నారు. వారిది కమిటీ వారిని సంప్రదించవలసిన మొబైల్ నుంబర్లు:8919936009, 9398981487, 9618783336, 9393689689. వారధి సంక్రాంతి సంబరాలు కమిటీ.

# ఎఫ్‌డీసీ జీఎంగా శ్రీనివాస నాయక్ బాధ్యతల స్వీకరణ





**అమరావతి,డిసెంబర్ 30 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర టెలివిజన్, నాటకరంగ అభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎఫ్‌టీవీటీడీసీ) జనరల్ మేనేజర్‌గా ఎం.శ్రీనివాస నాయక్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. మేనేజర్‌గా విధులు నిర్వర్తిస్తున్న శ్రీనివాస నాయక్‌కు జనరల్ మేనేజర్‌గా పదోన్నతి కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు ఇచ్చింది.దీంతో శ్రీనివాస నాయక్ తాజాగా ఆర్‌టీసీ బస్టాండ్ ప్రాంగణంలోని ఎన్‌టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌లోగల ఎఫ్‌డీసీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఉమ్మడి రాష్ట్రంలో ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో స్టెనోగ్రాఫర్‌గా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించిన నాయక్ అంచెలంచెలుగా ఎదిగి జనరల్ మేనేజర్ స్థాయికి చేరుకున్నారు. జీఎంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస నాయక్ మాట్లాడుతూ గౌరవ సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు, ఎఫ్‌డీసీ ఎండీల సలహాలు సూచనలు మేరకు విధులు నిర్వర్తించి సంస్థ అభివృద్ధితో పాటు కళాకారుల సంక్షేమానికి అవసరమైన సేవలంది స్తానని పేర్కొన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస నాయక్‌కు రాష్ట్ర సినిమాటోగ్రఫీ, పర్యాటక శాఖ మంత్రివర్యులు కందుల దుర్గేష్, సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కేఎస్ విశ్వనాథన్‌తో పాటు ఫిల్మ్, టెలివిజన్, నాటకరంగ ప్రముఖులు నాయుడు గోపి, రాందాసు నాయుడు, బాలు, సింగర కొండయ్య చౌదరితో పాటు మేనేజర్ చల్లా శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# సతీష్ రెడ్డికి ప్రతిష్టాత్మక ఎడ్యుకేషన్ ఛేంజ్ మేకర్ అవార్డు



**కాకినాడ,డిసెంబర్ 30 (వార్తాప్రభ) :** భారత ప్రభుత్వానికి చెందిన ఐ.సి.టి. అకాడమీ సంస్థ విజయవాడలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో 71వ ఐ.సి.టి. అకాడమీ బ్రిడ్జ్ కాన్ఫరెన్స్‌లో ప్రతిష్టాత్మక ఎడ్యుకేషన్ చేంజ్ మేకర్ అవార్డును ఆదిత్య యూనివర్సిటీ ప్రో. ఛాన్సలర్ అందుకున్నట్లు ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్, ఆదిత్య యూనివర్సిటీ ఛాన్సలర్ నల్లమిల్లి శేషారెడ్డి తెలిపారు. "ఎడ్యుకేషన్ ఛేంజ్ మేకర్" అవార్డు గ్రహీత ఎన్. సతీష్ రెడ్డికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత ప్రోఛాన్సలర్ ఎన్. సతీష్ రెడ్డి మాట్లాడుతూ, అవార్డు అందుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఉన్నత విద్యలో అసాధారణ నాయకత్వాన్ని, విద్యా నైపుణ్యాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఆదిత్య అనుసరిస్తున్న ప్రభావవంతమైన ప్రయత్నాలను అభినందిస్తూ, ఐ.సి.టి. అకాడమీ బోర్డు ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు లభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ అవార్డుతో మరింత సంస్కరణలతో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి మరింత ఉత్సాహంగా ముందుకు వెళతామన్నారు. ఐ.సి.టి. లాభాపేక్ష లేని సంస్థని, ఈ సంస్థ ద్వారా ప్రతిష్టాత్మకమైన ఎడ్యుకేషన్ ఛేంజ్ మేకర్ అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. అవార్డు గ్రహీత సతీష్ రెడ్డికి ఆదిత్య విద్యాసంస్థల డైరక్టర్ నల్లమిల్లి శృతి, సెక్రటరీ నల్లమిల్లి కృష్ణదీపక్ రెడ్డి, డిగ్రీ కళాశాల డైరక్టర్ సుగుణ, ఆదిత్య యూనివర్శిటీ డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ ఎం.శ్రీనివాసరెడ్డి, వైస్ చాన్సలర్ ఎం.బి. శ్రీనివాస్, ప్రో వైస్ ఛాన్సలర్లు ఎస్.రమాశ్రీ, ఆదిరెడ్డి రమేష్, రవి తంగజన్, రిజిస్ట్రార్ జి. సురేష్, వివిధ విభాగాల డీన్లు అభినందనలు తెలియజేశారు.

# హెట్రో డ్రగ్స్ క్యాంపస్ ప్లేస్ మెంట్స్ లో ఆదిత్య విద్యార్థుల ప్రతిభ



**కాకినాడ,డిసెంబర్ 30 (వార్తాప్రభ) :** స్థానిక ఆదిత్య డిగ్రీ,పీజీ కళాశాలల విద్యార్థులు ప్రముఖ హెట్రో డ్రగ్స్ సంస్థ చే నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలలో చక్కని ప్రతిభ కనబరచి ఉద్యోగాలు సాధించినట్లు ఆదిత్య డిగ్రీ,పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా. బి.ఈ.వి.ఎల్. నాయుడు తెలియ జేశారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలో ప్రతిష్టాత్మక ఔషధ తయారీ సంస్థ హెట్రో డ్రగ్స్ వారిచే క్యాంపస్ ఇంటర్వ్యూలు జరిగాయి ఆదిత్య డిగ్రీ కళాశాలల విద్యార్థులు పాల్గొన్న ఈ ఇంటర్వ్యూలలో బి.ఎస్.సి (రసాయన శాస్త్రం) విభాగానికి చెందిన 392 మంది విద్యార్థులు ఎంపికయ్యారని డా. బి.ఈ.వి.ఎల్.నాయుడు తెలిపారు. డిగ్రీ సిలబస్ తో పాటు క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్, కంపెనీ బేస్డ్ ట్రైనింగ్ ను ఇవ్వడం వలన, మాక్ ఇంటర్వ్యూలు నిర్వహించడం వలన పెద్ద ఎత్తున విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని ఆదిత్య డిగ్రీ కళాశాల సెక్రెటరీ డా.ఎన్.సుగుణా రెడ్డి తెలిపారు. హెట్రో డ్రగ్స్ హెచ్.ఆర్. ప్రతినిధులు ఎంపికైన విద్యార్థులకు ఆకర్షణీయమైన వేతనంతో పాటు భవిష్యత్తులో మంచి కెరీర్ అవకాశాలు ఉంటాయని తెలిపారు.ఈ సందర్భంగా ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డా. ఎన్. శేషారెడ్డి, సెక్రటరీ డా.ఎన్.సుగుణా రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డా.బి.ఈ.వి.ఎల్.నాయుడు,ఆదిత్య డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సి.సత్యనారాయణ, అలాగే రసాయన శాస్త్ర విభాగాధిపతులు కె.సురేష్, డా.కె. నాగు, ప్లేస్ మెంట్ కో-ఆర్డినేటర్స్ ఎల్.దివాకరరావు, కిషోర్ కుమార్, కళాశాలల ప్రిన్సిపాల్స్ హెట్రోడ్రగ్స్ క్యాంపస్ డ్రైవ్లో ఎంపికైన విద్యార్థులను హృదయపూర్వకంగా అభినందించి, వారి భవిష్యత్ విజయాలకు శుభాకాంక్షలు తెలిపారు.

# హాలాహలం అమృతం రెండూ పుట్టినరోజు ముక్కోటి ఏకాదశి





**విస్సన్నపేట,డిసెంబర్ 30 (వార్తాప్రభ) :** సూర్యదేవుడు ఉత్తరాయణానికి మారే ముందు వచ్చే ధనుర్మాస శుద్ధ ఏకాదశినే వైకుంఠ ఏకాదశి లేదా ముక్కోటి ఏకాదశి అని అంటారని శ్రీ శంకు చక్ర సహిత దాసాంజనేయ స్వామి వారి ఆలయంలో పూజారి తెలియజేశారు. సూర్యదేవుడు ధనస్సులో ప్రవేశించిన అనంతరం మకర సంక్రమణం వరకు జరిగే మార్గం మధ్య ముక్కోటి ఏకాదశి వస్తుందని ఆ శుభదినం వైకుంఠ వాకిళ్లు తెలుసుకొని ఉంటాయని వైష్ణవాలయాలలో గల ఉత్తర ద్వారం దగ్గర భక్తులు తెల్లవారుజామునే భగవత్ దర్శనం కొరకు వేసి ఉండటం పురాణ కాలం నుండి వస్తుందన్నారు. ఈ మహోన్నతమైన రోజు మహావిష్ణువు గరుడ వాహనదారుడై మూడు కోట్ల దేవతలతో భూలోకానికి దిగివచ్చి భక్తులకు దర్శనమిస్తారని కనుక దీనిని ముక్కోటి ఏకాదశి అని పేరు వచ్చిందని అన్నారు. ముక్కోటి ఏకాదశి రోజునే హాలాహలం అమృతం రెండూ పుట్టాయని హాలాహలంను ముక్కంటి మింగి వేయటం జరిగిందని మహాభారత యుద్ధంలో భగవద్గీతను శ్రీకృష్ణుడు అర్జునునికి ఇదే శుభదినాన ఉపదేశించారని అనాదిగా చెప్పుకుంటూ ఉండటం జరుగుతుందన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు జాగరణ జపం ధ్యానం హనుమాన్ చాలీసా తదితర కార్యక్రమాలు నిర్వహించారు.

# అనారోగ్య బాధితులకు ఎల్.ఓ.సిలను అందజేసిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు





**విజయవాడ రూరల్ (గొల్లపూడి),డిసెంబర్ 30 (వార్తాప్రభ) :** సీఎం సహాయనిధి నుంచి మంజూరైన లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్.ఓ.సి)లను మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు గొల్లపూడిలోని తమ కార్యాలయంలో అనారోగ్య బాధితులకు మంగళవారం అందజేశారు.మైలవరం నియోజక వర్గ పరిధిలోని 5 గురు లబ్ధిదారులకు రూ.11.40 లక్షల విలువైన ఎల్.ఓ.సిలు మంజూరైనట్లు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు తెలిపారు. మైలవరం గ్రామానికి చెందిన షేక్ మహమ్మద్ కు రూ.2 లక్షలు, జి.కొండూరు మండలం కవులూరు గ్రామానికి చెందిన కాంద్రు కోటేశ్వరరావుకు రూ. 2.99లక్షలు, మైలవరం గ్రామానికి చెందిన సైదం ఆగ్నేసమ్మకు రూ.1.40 లక్షలు, ఇబ్రహీంపట్నం మండలం కేతనకొండ గ్రామానికి చెందిన మొగులూరు సుబ్బారావుకు రూ.2లక్షలు, జి.కొండూరు మండలం వెలగలేరు గ్రామానికి చెందిన కొండేటి రామకృష్ణకు రూ.3 లక్షలు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరయ్యాయి.వీటిని సద్వినియోగం చేసుకుని ఆరోగ్యంగా ఉండాలని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు ఆకాంక్షించారు. సీఎంఆర్ఎఫ్ నుంచి వెంటనే సాయం మంజూరు చేస్తున్న సీఎం చంద్రబాబు కి లబ్ధిదారుల తరపున ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు, తదితరు లు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా వైకుంఠ ఏకాదశి..





**గుడ్లవల్లేరు,డిసెంబర్ 30 (వార్తాప్రభ) :** అత్యంత పవిత్ర పర్వదినమైన వైకుంఠ ఏకాదశి వేడుకలు గుడ్లవల్లేరు మండలంలోని డోకిపర్రు గ్రామంలోని శ్రీ భూసమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో భక్తిశ్రద్ధలతో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనం ఏర్పాటు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఉదయం నాలుగు గంటలకు వేద పండితుల సమక్షంలో ఆలయ నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయభాస్కరమ్మ దంపతులతో పాటు పామిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, పీ ప్రసన్న, వెంకటలక్ష్మి, కష్ణవేణి తదితరుల ద్వార పూజ అనంతరం భక్తులకు వైకుంఠ (ఉత్తర ) ద్వార దర్శనం కల్పించారు. అంతకు ముందు వేద పండితులు స్వామి వారికి అభిషేకం, పుష్పాలంకరణ సేవ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు డోకిపర్రు మహాక్షేత్రంలో వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్నారు. ఉదయపు తొలి ఘడియల నుంచే భక్తులు గోవింద నామస్మరణతో స్వామివారిని దర్శించుకున్నారు. వైకుంఠ ఏకాదశి రోజున వైకుంఠ ద్వారం వైపు నుంచి స్వామివారి దర్శనం చేసుకుంటే పాప విమోచనం కలిగి మోక్షప్రాప్తి కలుగుతుందన్న నమ్మకంతో భక్తులు అత్యంత భక్తితో దర్శనం చేసుకున్నారు. విశేష పుష్పాలంకరణతో శోభాయమానంగా దర్శనమిచ్చిన శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులకు అపూర్వానుభూతిని కలిగించారు. అర్చకుల వేద మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నాదంతో ఆలయ ప్రాంగణం ఆకట్టుకుంది. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు పీ వీ కష్ణారెడ్డి, సుధారెడ్డి పర్యవేక్షణలో ఆలయ నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయభాస్కరమ్మ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు. భక్తులకు తీర్థ, ప్రసాదాలు అందచేశారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా డోకిపర్రులో వైకుంఠ ద్వార దర్శనం పొందిన భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ పవిత్ర పర్వదినం సందర్భంగా స్వామివారి కపతో ప్రజలందరికీ సుఖశాంతులు, ఐశ్వర్యం కలగాలని వేద పండితులు ప్రత్యేక పూజలు ఒనరించారు. అలాగే గుడ్లవల్లేరు శ్రీ రుక్మిణీ, సత్యభామా సమేత వేణుగోపాల స్వామివారి ఆలయం, శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామివారి ఆలయం, వడ్లమన్నాడు శ్రీ రుక్మిణీ, సత్యభామా సమేత వేణుగోపాల స్వామివారి ఆలయం, కౌతవరం శ్రీ చెన్నకేశవాలయాల్లో స్వామివార్లు ఉత్తరముఖ ద్వారాన భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివార్లు పుష్పాలంకరణతో భక్తి తన్మయత్వంలో తేలియాడే విధంగా సర్వాలంకార శోభితులుగా భక్తులకు కనిపించారు. స్వామివార్లను దర్శించుకునేందుకు భక్తులు అధికసంఖ్యలో విచ్చేసి, ఆలయాల ఎదుటనున్న రోడ్ల వెంబడి భారీ క్యూలైన్లుగా బారులు తీరారు. భక్తిప్రపత్తులతో భక్తులంతా స్వామివారిని దర్శించుకుని తీర్ధ ప్రసాదాలను స్వీకరించారు.

# వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజల అందరిపైనా ఉండాలి

-ప్రత్తిపాడు నియోజకవర్గం వైసీపీ కో-ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు



**కిర్లంపూడి,డిసెంబర్ 30 (వార్తాప్రభ) :** శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలందరిపైనా ఉండాలని ప్రత్తిపాడు నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని కిర్లంపూడి మండలం చిల్లంగి గ్రామంలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఆలయానికి వచ్చిన మాజీ మంత్రి,రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభం సతీమణి పద్మావతి,ముద్రగడ గిరిబాబులకు ఆలయ కమిటీ సభ్యులు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి పర్వదినాన పురస్కరించుకుని అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలిరావడం స్వామివారిని దర్శించుకోవడం చూస్తుంటే రోజురోజుకు ప్రజల్లో భక్తి భావం పెరగడం శుభపరిణామన్నారు. ఆ స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరి పైనా ఉండాలని మనసారా కోరుకుంటున్నానన్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్న కమిటీ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు.ఆయన వెంట జగపతినగరం మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు ముద్రగడ అభిమానులు పాల్గొన్నారు.

# వైకుంఠ ఏకాదశి సందర్భంగా వాసవి క్షేత్రానికి పోటెత్తిన భక్తులు



**పెడన,డిసెంబర్ 30 (వార్తాప్రభ) :** పవిత్ర ధనుర్మాసాన్ని పురస్కరించుకుని వైకుంఠ ఏకాదశి సందర్భంగా పెడన శ్రీ వాసవి క్షేత్రానికి పోటెత్తిన భక్తులు ఈ సందర్భంగా ఉత్తర ద్వార మార్గాన శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న భక్తులు ఈ సందర్భంగా పెడన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్న మంజులత దంపతులతో పాటు కేసిజిఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన అధ్యక్షురాలు కొమ్మూరి విజయదుర్గ చంద్రశేఖర్ దంపతులచే శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు18 రకముల ద్రవ్యములతో అభిషేకములను శ్రీ వాసవి క్షేత్రం ఆలయ ప్రధాన అర్చకులు స్వర్ణ సాయిబాబు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ వాసవి మహిళా మండలి కేసిజిఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన సంయుక్త ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు గోవింద నామాలు విష్ణు సహస్రనామం భగవద్గీత తిరుప్పావై పారాయణలను అత్యంత భక్తిశ్రద్ధలతో చదివారు. వేకువ జాము నుండి అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్న భక్తులకు పట్టణ ఆర్యవైశ్య సంఘం వారు తీర్థ ప్రసాదములు అందజేశారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్న పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి కొల్లూరి రాజా కార్యదర్శి జవ్వాజి నాగు సభ్యులు ఉదయగిరి గోపాల్ శ్రీ వాసవి మహిళా మండలి అధ్యక్షురాలు మామిడి సావిత్రి ప్రధాన కార్యదర్శి కొల్లూరి పద్మ కోశాధికారి కొమ్మూరి సుమన కే సి జి ఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన ప్రధాన కార్యదర్శి జవ్వాజి మాధవి కోశాధికారి తమ్మన అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# క్విజ్ పోటీలలో వివేకానంద విద్యార్థుల అసాధారణ

- ప్రథమ స్థానం సాధించడంతో పాటు రూ.లక్ష నగదు బహుమతి
- ప్రతిభ చాటిన విద్యార్థినులపై అభినందనల వర్షం







**మైలవరం,డిసెంబర్ 30 (వార్తాప్రభ) :** క్విజ్ పోటీలలో మైలవరం పట్టణం లోని వివేకానంద ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థుల అసాధారణ ప్రతిభ కనబరిచారు. విజయవాడ లోని వికాస్ ఇంజినీరింగ్ కళాశాల లో జరిగిన క్విజ్ పోటీలలో వివేకానంద ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచి రూ. లక్ష నగదు బహుమతిని గెలుచుకున్నారు.డిసెంబర్ 29న వికాస్ ఇంజినీరింగ్ కళాశాలలో ఇన్నో వికాస్ 2025 వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రాజెక్టులు - భవిష్యత్ గురించి నిర్వహించిన క్విజ్ పోటీలలో వివేకానంద పాఠశాల విద్యార్థు లు పాల్గొన్నారు.వికాస్ కళాశాల కరస్పాండెంట్ నర్సిరెడ్డి కుమార్తె కీర్తిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలలో మైలవరం వివేకానంద హైస్కూల్ లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థినులు ఎస్. సాయి సహస్ర, ఇ.ఆణువర్షిణి, టి.శివప్రియ లు ప్రాజెక్టుల గురించి అందరికి అర్ధమయ్యేలా సవివరంగా వివరించడం జరిగింది.చిన్న వయస్సులోనే ఇంతటి ప్రతిభ కనబర్చిన విద్యార్థినులను న్యాయనిర్ణతలు ప్రథమ స్థానానికి ఎంపిక చేశారు.విద్యార్థులకు మెమోంటోలతో పాటు లక్ష రూపాయలు నగదు బహుమతిగా అందజేయడం విశేషం.ప్రథమ బహుమతి గెలుచుకున్న విద్యార్థినులను అతిథులు ప్రశంసించారు. అత్యంత ప్రతిభ కనబర్చి పాఠశాల ప్రతిష్టను ఇనుమడింపజేసిన విద్యార్థులను కరస్పాండెంట్ పాములపాటి రాజారెడ్డి, ప్రిన్సిపాల్ మల్లెల వెంకట శ్రీనివాస రావు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందించారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188